# సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలి..



16లో.. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 24, సెప్టెంబర్ 2024 16 పేజీలు



2 లో..

# దడపుట్టిస్తున్న ధరలు

బంగారమైన సన్న బియ్యం

పెరుగుతున్న నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు

సామాన్యులపై మోయలేని భారం

ధరల నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలంటున్న జనం

వణికిస్తున్న వంట నూనెల ధరలు

ప్రభాతవార్త , వరంగల్ బ్యూరో:

రోజురోజుకు ఒకవైపు నిత్యవసర వస్తువులు, మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పాలకులు ధరలను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. సామాన్యులకు నిత్యవసర, కూరగాయల ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. నిత్యము కూలి పని చేసుకుని పదోపరకో సంపాదించుకునే సామాన్యులు పై భారం పడుతుంది. కూలి పని చేసి రోజు 500 రూపాయలు సంపాదించుకున్నప్పటికీ సరుకులు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో వారి జీవన విధాన పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. గత వారం పది రోజుల్లో ధరలు పెరగడంతో ప్రజలు అయోమయం చెందుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వచ్చే నెలలో దసరా , దీపావళి పండుగలు రానున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు నింగి నంటడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి నియామకం ఎప్పుడు..?



2 లో..

కాంగ్రెస్ వర్గపోరుతో ఆగిన నియామకం

త్వరితగతిన నియామకం చేపట్టాలని కోరుతున్న రైతులు

మహబూబాబాద్,ప్రభాతవార్త: రాష్ట్రంలో గత తొమ్మిది నెలల క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నేటికి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి నియామకానికి నోచుకోలేదు. ఇటీవల రాష్ట్రంలో కొన్ని వ్యవసాయ మార్కెట్‌లకు రాష్ట్రప్రభుత్వం పాలకమండలి కమిటీలను నియమించింది. అయితే గత నాలుగు రోజుల క్రితం మరికొన్ని వ్యవసాయ మార్కెట్‌లకు పాలకమండలిని నియమించింది. అందులో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ లేకపోవడం నాయకులు, రైతుల్లో నిరుత్సాహం ఏర్పడింది. మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్‌ను డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన వారిని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

# పసిపిల్లలపై పోలీసు జులుం



అకారణంగా 8 మంది పిల్లలపై ఎఫ్.ఐ.ఆర్?

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త : అభం శుభం తెలియని చిన్నారులపై పోలీసు కర్కశంగా కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే హన్మకొండలోని రాంనగర్ టవర్ ఆపార్ట్‌మెంట్‌లో జరిగిన ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఓ కానిస్టేబుల్ తన పలుకుబడిని పోలీస్ స్టేషన్‌లో ఉన్న పరపతిని ప్రయోగించి 8 మంది చిన్నారులపై ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేయడం పోలీస్ వర్గాల్లోనే చర్చకు దారితీసింది.సాధారణంగా చిన్నారులు వచ్చే ఆపార్ట్‌మెంట్‌లో ఆటాలాడుకోవడంలో భాగంగా సమీపంలోని ఉన్న వాహనాలకు గీతలు పడటం స్వల్పంగా రాసుకుపోవడం లేదా పెన్ను పెన్సిల్‌తో గీతలు గీయడం వంటివి జరుగుతుంటాయి. 2లో...



2లో..

# పత్తి చేనులో మళ్లీ కనిపించిన పులి కాలి ముద్రలు

ములుగు, ప్రభాతవార్త : ములుగు మండలం మదనపల్లి గ్రామం లోని వనం సాంబయ్య పత్తి చేనులో మళ్లీ పులి కాలి ముద్రలు కనిపించినట్లు ఈ ప్రాంత రైతుల ద్వారా తెలిసింది. గత పదిహేను రోజుల క్రితం ఇదే ప్రాంతంలో కనిపించిన చిరుత పులి కాలి ముద్రలు, చిరుత పులి వలన అటవీ శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు.

# వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో కలకలం

మంత్రి వర్సెస్ ఎమ్మెల్సీ

కాంగ్రెస్ నాయకుల మాటల యుద్ధం

విబేధాలతో భగ్గుమన్న వరంగల్ తూర్పు

పది నెలలకే మంత్రిపై అసమ్మతి వర్గం

టిపిసిసి చీఫ్‌ను కలిసిన తూర్పు కాంగ్రెస్ శ్రేణులు

విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ ఆయూబ్ ఘాటు వాఖ్యలు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త: వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో ఒక్కసారిగా విబేధాలు భగ్గుమన్నాయి. పట్టుమని పదినెలలు కాకుండానే మంత్రిపై అసమ్మతి వర్గం పెద్దలు అధిష్టానం పెద్దలను కలవడం చర్చనీయంశమైంది. తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కొద్దిపాటి మెజార్టీతో గెలిచినా అభివృద్ధిని పక్కనబెట్టి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పని చేసిన వారిని కూడా...



2 లో..



# దడపుట్టిస్తున్న ధరలు

మొదటిపేజీ తరువాయి

ధరలు పెరుగుతున్నప్పటికీ బ్లాక్ మార్కెటింగ్ను నియంత్రించడంలో సామాన్యులకు తక్కువ ధరకు సరుకులు అందించడంలో ప్రభుత్వము దృష్టి పెట్టకపోవడం అన్యాయం అంటున్నారు. సామాన్యుల జీవనం భారంగా పరిణమించిన తరుణంలో ధరల పెరుగుదల వారిని మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుంది. లీటర్ సన్‌ఫ్లవర్ నూనె 105 రూపాయలు ధర పలకగా ప్రస్తుతం 125 రూపాయలకు చేరింది. ఒకసారిగా 20 నుండి 30% మేరకు ధరలు పెరగడతో సామాన్యులు ఆలోచనలో పడ్డారు. ఫైన్‌రకం బియ్యం కిలో 70 రూపాయలు ధర పలుకుతుంది. ముందు ముందు మరింత ధర పెరుగుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. టమాటా కిలో 60 రూపాయలకు చేరింది. ఉల్లి కూడా అదే బాటలో ఉంది. సన్నబియ్యం మరింత ప్రియమైంది. పప్పుల ధరలు పెరిగినట్లుగానే సన్నబియ్యం ధరలు కూడా పెరుగుతూ పోతున్నాయి. సన్న రకాల ధాన్యాన్ని క్వింటాలుకు రూ. 2,500 నుండి రూ. 3,000 లకే రైతుల నుండి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. సన్న బియ్యానికి డిమాండ్ ఉండటంతో అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. బియ్యం మార్కెట్ పై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. శనగపప్పు కిలో 85 రూపాయలు ధర పలకగా ప్రస్తుతం 110 రూపాయలకు చేరింది. మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. వంటనూనెలపై దిగుమతి సుంకం 20 శాతం మేరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వము నిర్ణయించడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పొద్దు తిరుగుడు, సోయాబీన్, రిఫైండ్ పామాయిల్, వేరుశనగ నూనెలపై దిగుమతి సుంకం 12.5% నుంచి 32.5%కు పెంచినట్లు కేంద్ర ప్రభుత్వము ఈ మధ్యకాలంలో ప్రకటన చేసింది. ఆ తర్వాత వెంటనే నూనెల ధరలు 20% మేరకు ఒక్కసారిగా పెరిగాయి. వేరుశనగనూనె 170 రూపాయలకు చేరింది. స్టాక్ ఉన్న సరుకులపై కూడా పెరిగిన రేట్లు అమలు చేస్తున్నారు. దీంతో ప్రజలపై మరింత భారం పడుతుంది. విజయ వంట నూనె ధరలు కూడా బాగా పెరిగాయి. స్టాక్ ఉన్న వస్తువులను పాత ధరలకే విక్రయించాలని కేంద్ర ప్రభుత్వము సూచించినప్పటికీ వ్యాపారస్తులు అమలు చేయకపోవడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ధరలు దసరా పండుగ నాటికి మరింత పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా ఈ నెలలో భారీ వర్షాలు కురవడం వరదలు రావడంతో ఉల్లి, వెల్లుల్లి ధరలు విపరీతంగా పెరిగాయి. రాష్ట్రంలో వెల్లుల్లి కిలో 350 రూపాయలు ధర పలుకుతుండగా, ఉల్లికిలో 60 రూపాయలకు చేరింది. వరదలు, వర్షాలనే పద్యంలో వీటి ధరలు పెంచక తప్పలేదు. వెల్లుల్లి మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి 30 నుంచి 40% వరకు దిగుమతి చేసుకుంటున్నారు. అంతేకాకుండా వెల్లుల్లి రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్‌రాష్ట్రాల్లో కూడా పండిస్తారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఆయా రాష్ట్రాల్లో దిగుబడి తగ్గింది. దీంతో వెల్లుల్లి రేటు భారీగా పెరిగింది. మున్ముందు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఉల్లి కూడా 60 రూపాయల నుంచి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. కందిపప్పు కిలో 150 నుంచి 180 రూపాయలకు పెరిగింది. పెసరపప్పు కిలో 130 నుంచి 150 రూపాయలకు చేరింది. కూరగాయల విషయానికొస్తే పచ్చిమిర్చి కిలో 120 రూపాయలకు ధర చేరింది. క్యాలీఫ్లవర్ కిలో 150 రూపాయలు ధర పలుకుతుంది. టమాట, బీరకాయ, దోసకాయ, పొట్లకాయ, బెండకాయ, వంకాయ కూరగాయలు కిలో ధర 60 రూపాయలు పలుకుతుంది. చిక్కుడు బీన్స్ కిలో 120 రూపాయలకు చేరింది. ధరలు మాత్రం పెరుగుతూ పోతున్నాయి. తప్పు నియంత్రించడంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ప్రజల విమర్శిస్తున్నారు. మార్కెట్లో ధరలు విపరీతంగా ఉన్నందున ప్రభుత్వము రేషన్ దుకాణాలు, రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలకు ఉల్లిగడ్డలు, ఉప్పు, పప్పులు తదితర నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోజురోజుకు కూరగాయల తోటలు సాగు చేసే ఎకరాల సంఖ్య తగ్గుతుంది. సాగు చేసినప్పటికీ వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# పసిపిల్లలపై పోలీసు జులుం

మొదటిపేజీ తరువాయి

క్రికెట్ బాల్‌తో కొట్టినప్పుడు అద్దాలు ధ్వంసంకావడం వంటివి సహజంగా జరుగుతున్న ఘటనలు అనేకం ఉన్నాయి. జరిగిన డ్యామేజీకి బాధితుల నుంచి కొంత సొమ్ము వసూలు చేయడం సాధారణంగా జరుగుతుంటాయి. కానీ ఈ తరహా ఘటనలు తీవ్రంగా పరిగణించి తన పోలీస్ వ్యవహార శైలిని పబ్లిక్‌లో చిన్నారులపై ప్రయోగించి వారు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి పోలీస్‌స్టేషన్‌లో బలవంతంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పోలీస్ వర్గాల్లోనే తీవ్ర చర్చకు దారితీసే విధంగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభం శుభం తెలియని చిన్నారులపై జులుంప్రదర్శించి వారి తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తించి పరిసర ప్రాంతాల ప్రజలను భయాందోళన కలిగించే విధంగా ఓ కానిస్టేబుల్ వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. జిల్లా ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు ఆ కానిస్టేబుల్ వ్యవహార శైలిని ఎఫ్ఐఆర్ చేసిన తీరును పరిశీలించి తమకున్యాయం చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి నియామకం ఎప్పుడు..?

మొదటిపేజీ తరువాయి

మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్‌ను ఎన్నుకోకపోవడానికి కాంగ్రెస్‌లో వర్గపోరు ప్రధాన కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే రాష్ట్ర మంత్రి వర్యుల సమీప బంధువు వారి సూచనల మేరకే ఈ ఎన్నిక వాయిదా పడుతూ వస్తుందని పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నిక ఎప్పటికి జరుగుతుందోనని నాయకుల్లో అయోమయం నెలకొంది. పత్తి పంట సీజన్ కావడంతో మార్కెట్‌లో అవకతవకలు జరుగకుండా పాలకమండలి చూసుకోవాలని కాని నేటికి పాలకమండలి నియమించకపోవడంతో రైతుల్లో సైతం అసహనం కనిపిస్తుంది. జిల్లాలో కేసముద్రం మార్కెట్ గత నాలుగు రోజుల క్రితం నియమించగా మహబూబాబాద్‌కు ఎందుకు నియమించలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో మిగతా మార్కెట్‌లకు కూడా పాలకమండలిని నియమించడం జరిగింది. ఇప్పటికైనా మహబూబాబాద్ మార్కెట్ పాలకమండలిని త్వరితగతిన నియమించి రైతులకు భరోసా కల్పించాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

# పెసా చట్టం పటిష్ట అమలుకు పెసా కమిటీలు కృషిచేయాలి...

ఐటిడిఏ ఏపిఓ జనరల్ కనక భీమ్ రావు

ములుగు జిల్లా క్రైమ్,ప్రభాత వార్త

పెసా చట్టం పటిష్ట అమలుకు పెసా కమిటీలు కృషి చేయాలని ఐటిడిఏ ఏపిఓ కనక బీమ్ రావు అన్నారు.సోమవారం ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయంలో జిల్లా పెసా కో ఆర్డినటర్ కొమరం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపిఓ జనరల్ కనక బీమ్ రావు హాజరై మాట్లాడారు. ఆదివాసీ గిరిజన సంప్రదాయాల బద్దంగా గ్రామ సభలు నిర్వహించుకునే అధికారం పెసా కమిటీలకు ఉందన్నారు.పెసా గ్రామ సభ తీర్మానాలు అమలు చేసే బాధ్యత 29 ప్రభుత్వ శాఖల అధికారులకు ఉంటుందన్నారు.ఆదివాసీ చట్టాలు,హక్కులు సాంప్రదాయాలు అమలు చేసుకునే అధికారం పెసా గ్రామసభలకు ఉందన్నారు.ఏజెన్సీలో అన్ని శాఖల అధికారులు ప్రాజెక్ట్ అధికారి ఉత్తర్వులు అనుసరించి పనిచేయాలని అధికారులకు ప్రకటనలో తెలిపారు.ఏజెన్సీ అభివృద్ధి కి అన్ని శాఖల అధికారులు కృషిచేయాలని ఆదేశించారు.పెసా కమిటీలు బాధ్యత యుతంగా పెసా గ్రామసభలు నిర్వహించేందుకు కృషి చేయాలనీ కమిటీలను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఓఎఫ్ఆర్ డిటి వెంకన్న,పెసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బుల ముత్యాలరావు,వజ్జ రాజు,ఇర్ప రాజు,ఇంద్ల సమ్మయ్య,జోగ నరేందర్,పాయం రాకేష్,112 గ్రామ పంచాయితీల పెసా మొబిలైజర్లు పాల్గొన్నారు.



# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా ప్రభాత వార్త:

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు,ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి,ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు.

వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ – 34, పెన్షన్లు – 6 , ఇందిరమ్మ ఇళ్ల – 2, రుణాలు మంజూరు –6, ఇతర శాఖలకు సంబంధించినవి – 25, మొత్తం 73 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్దం చేసుకున్న



ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు.పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంఅండ్హెచ్ ఓ అప్పయ్య, డిపిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని,సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేనులో మళ్లీ కనిపించిన పులి కాలి ముద్రలు

మొదటిపేజీ తరువాయి

అప్పటి నుండి మళ్లీ కనిపించని పులి తిరిగి మళ్లీ పత్తి చేనులో తిరిగినట్లు కాలి ముద్రల ఆనవాళ్ళతో అర్థమవుతుంది. మళ్లీ ఈ ప్రాంతానికి పులి వచ్చిందనే వార్త తెలియగానే రైతులు ఆందోళన చెందుతున్నారు.

# వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో కలకలం

మొదటిపేజీ తరువాయి

గుర్తించడం లేదని అందుబాటులో లేని నాయకులతో వేగలేమని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అన్నారు. సోమవారం టిపిసిసి పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసేందుకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి సుమారు 21 వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పులోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని కేవలం ఈ ప్రాంత అభివృద్ధి కోసమే పోటీ పడుతున్నామని అన్నారు. తూర్పు నుంచి గెలిచిన నాయకులు కేవలం అధికారానికి పరిమితమై ప్రజలు కష్టాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇదంతా చూసి తాము సిఎం వద్దకు పిసిసి నాయకుల వద్దకు వెళ్లడం వల్లనే ఇప్పుడిపుడు గెలిచిన నాయకులు తూర్పు జరిగే కార్యక్రమాల్లో హాజరవుతున్నారని అన్నారు. కొంతమంది నాయకులు తూర్పు పాలనలో జోక్యం చేసుకుంటున్నందున అభివృద్ధి, పాలన మొత్తం భ్రష్టు పట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల ప్రజల పార్టీ అని ఇపుడు గెలిచిన నాయకులు పేదలకు అందుబాటులో లేకుండా పోయారని అందుకే అందరం కలిసి కట్టుగా తూర్పు అభివృద్ధి కోసం ఇతర నాయకులతో జట్టుకట్టు ముందుకు సాగుతున్నామని నరేంద్రకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్, సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, గోరంట రాజు, రాచర్ల కుమార్, కొరివి పరమేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్సెస్ ఎమ్మెల్సీ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి అయాబ్ సోమవారం ఓ ప్రయివేట్ హాల్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీల నుంచి పోటీ చేసి గెలుపొందినా అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు దమ్ము, ధైర్యం ఉంటే వారి పదవులకు రాజీనామాలు చేసి మళ్లీ పార్టీలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ అయూబ్, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్, మడిపల్లి కృష్ణగౌడ్, మీసాల ప్రకాశ్‌లు డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ద్రోహం చేసి అధికార పార్టీలో చేరి ఇపుడు మళ్లీ అదే పద్ధతిలో తూర్పులోని కాంగ్రెస్ పార్టీని నాశనం చేసేందుకు కొంతమంది కంకణం కట్టుకున్నారని అన్నారు. టిపిసిసి అధ్యక్షున్ని కలవడం తప్పు కాదని, తూర్పు అభివృద్ధి కావడం లేదని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్పడవద్దని సూచించారు. గత పాలనలో అక్రమంగా డబ్బు సంపాదించి కాంగ్రెస్ పార్టీలో చేరి అదే ధోరణి అనుసరిస్తూ వరంగల్ తూర్పు కొండా దంపతుల రాజకీయ అభివృద్ధిని భ్రష్టు పట్టించే విధంగా చేస్తున్న వారి ఆగడాలకు చెక్ పెడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి తూర్పులో అభివృద్ధి జరగడం లేదంటూ అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ నష్టాన్ని వాటిల్లిస్తున్న వారిపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రూపులు కడుతున్న వారిని గుర్తించి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని టిపిసిసి అధ్యక్షునికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మంతెన సునీత, జన్ను వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్ర పూజల కలకలం..

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త

ఏజెన్సీ వెంకటాపురం మండలం బెస్త గూడెం గ్రామ శివారులో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తుల క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గ్రామస్తులు వివరాలు.. మండలంలోని వెంకటాపురం మరికాల వెళ్లే మార్గంలో బెస్తగూడెం గ్రామ శివారులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు.నిత్యం ప్రజలు నడిచే మార్గంలో ఒక చెట్టు కు పూజలు చేయడంతో ప్రజలు భయాందోలనుకు గురవుతున్నారు.క్షుద్ర పూజలు గ్రామం కూత వేట దూరంలో చేయడంతో ప్రజలు బయటికి రావడానికి భయపడుతున్నారు. చెట్టుకు ఎర్రటి చీరలు,కుంకుమ,పసుపు,ఎండు మిర్చి,జీడి గింజలు వున్నాయి.ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు భయంతో వణికి పోతున్నారు.ఈ క్షుద్ర పూజలు చేసింది ఊరి వాళ్ళా,బయటి వ్యక్తులా పోలీస్ లు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు . బెస్త గూడెం గ్రామ శివారులో ఈ క్షుద్ర పూజలు చేయడం మూడవ సారిగా కొందరు వ్యక్తులు చర్చించు కుంటున్న సమాచారం. పోలీసులు దృష్టి సారించి క్షుద్ర పూజలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

**-ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రామారావు**

*మరిపెడ, సెప్టెంబర్23, ప్రభాతవార్త:*



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టిశ్రీరాములు పేరును యదాతదంగా కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తల్లాడ వెంకట రామారావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని స్థానిక తహశీల్దారు దొడ్డారపు సైదులుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కొరకు అమరణ నిరాహర దీక్ష చేసి ఆత్మబలిదానం గావించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాదించిన మహవీరుడన్నారు. వారి ఆత్మ గౌరవం కాపాడడం కొరకు మహనీయుడు చిరంజీవి పొట్టి శ్రీరాములు పేరును ఆనాడు నామకరణం చేశారన్నారు. అలాంటి పేరును తొలగించి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టడం సరికాదన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజెప్పే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మధు, కాంతారావు, హరిప్రసాద్, అనిల్, రాము, వెంకన్న, మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*కురవి, సెప్టెంబర్23, ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దతండాకు చెందిన గుగులోతు సుధాకర్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె వెంట మాజీ జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీరామ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

**ఎంపి పొరిక బలరాంనాయక్**

*బయ్యారం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:*



విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్య అందించాలని మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాంనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని నామలపాడు వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల ప్రబలుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఎంపి వెంట పాక్స్ డైరెక్టర్ సీతారాంరెడ్డి, పొలెబోయిన వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, వెంకన్న, సంపత్, గోపాల్, ప్రిన్సిపల్ అశోక్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ ధనరాజ్, కబడ్డి కోచ్ అనిల్‌కుమార్, అద్యాపక బృందం, సిబ్బంది ఉన్నారు.

## సోషల్ మీడియా పోస్టుపై నియంత్రణ అవసరం

**-సిఐ రవికుమార్**

*బయ్యారం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:*



సోషల్ మీడియాలో మీరు పెట్టే పోస్టుపై నియంత్రణ అవసరమని బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చేతిలో ఫోన్ ఉందిగా అని ఇష్టంవచ్చిన రీతిలో వాట్సప్, ఫెస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్‌లలో నిరాదార, రెచ్చగొట్టే పెట్టవద్దని సూచించారు. ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను పెడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. వాట్సప్ గ్రూప్‌ల్లో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బయ్యారం మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

*మహబూబాబాద్, సెప్టెంబర్23, ప్రభాతవార్త:*



హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబాబాద్ నుండి టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి నూతన అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ సన్మాన సభపై చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరుచాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ నుండి జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ బోడ రవికుమార్‌నాయక్, జిల్లా వైస్ చైర్మన్ రామునాయక్, మీడియా ఇంచార్జ గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ కనబర్చాలి

**-డీఎస్పీ తిరుపతిరావు**

*మహబూబాబాద్, సెప్టెంబర్23, ప్రభాతవార్త*



విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు అన్నారు. సోమవారం మండలంలోని రెడ్యాల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రూరల్ సిఐ సర్వయ్యతో కలసి విద్యార్థులకు వాలీబాల్, క్యారం, క్రికెట్ తదితర క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు కొత్త చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఇష్టంతో చదివి పాఠశాలకు, తల్లితండ్రులకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై దీపిక, ఏఎస్సై సూరయ్య, పాఠశాల ప్రధానోపాద్యాయులు, వ్యాయామ ఉపాద్యాయులు, అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ సిబ్బందిపై దాడి

**-కేసు నమోదు చేసిన ఎస్సై**

*బయ్యారం, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*




పెట్రోల్ బంక్ సిబ్బందిపై దాడిచేసిన సంఘటన సోమవారం బయ్యారం మండలకేంద్రంలో చోటు చేసుకుంది. బంక్ యజమాని వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాలాజీపేటకు చెందిన వ్యక్తి కారులో 2వేల డిజిల్ పోయమని సిబ్బందిపై దాడి చేయగా వారు ప్రతిఘటిం చడంతో అక్కడి నుండి వెళ్లి రాత్రి సమయంలో టూవీలర్ పై వచ్చి బంక్‌లో చొరబడి డిజీల్ డిజిటల్ మీటర్‌ను ద్వంసం చేసి సిబ్బంది సన్ని, చందులపై దాడిచేసి కార్యాలయ తలుపులు ద్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో సుమారు 4,5లక్షల ఆస్తినష్టం జరిగిందని తెలిపారు.

-ఎస్సై తిరుపతిని వివరణ కొరగా బంక్‌పై దాడి చేసిన విషయం వాస్తవమేనని బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అమరజీవి పేరు మార్పుపై ప్రభుత్వం పునరాలోచించాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి తొలగించడం పట్ల ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు పేరును తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో దీనికి నిరసనగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీలం వెంకటేశ్వర్లు గుప్తా ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించడంతో పాటు స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రపంచాన్నే మనం తెలుగు వారివైపు చూసే విధంగా శాంతియుత ఉద్యమం చేసి అమరుడైన మహానుభావుడు పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటనపై పునరాలోచన చేసి ఆర్యవైశ్య మనోభావాలు దెబ్బతినకుండా ఆ మహనీయుడు పొట్టి శ్రీరాములు పేరును తెలుగు బాష విశ్వవిద్యాలయానికి యదావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోక పోయినట్లయితే రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులకు ఏకమై దశల వారిగా ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి వివిధ సంఘాలు పార్టీల నాయకులు సంఘీభావం తెలుపడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల కార్యదర్శి గంగిశెట్టి నాగభూషన్, కోశాధికారి మురికి మనోహర్‌రావు, పట్టణ సంఘం అధ్యక్షులు మురికి రవీందర్ గంగిశెట్టి శ్రీనివాస్, పుల్లూరు శివప్రసాద్, నీల శ్రీనివాస్, దేవ నాగరాజు, శివనాత్రి శ్రీనివాస్, పురం సతీష్, బచ్చు రాజయ్య, దేవ మురళీధర్, కిరణ్‌కుమార్, జయకృష్ణ, కేదారి, ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జరిగే కులగణన మార్చ్‌ను విజయవంతం చేయండి

*నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచాలని ప్రధాన డిమాండ్‌తో ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని మహార్యాలీని విజయవంతం చేయాలని నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 25న హలో బీసీ ఛలో హైదరాబాద్ కుల గణన మార్చ్ సుందరయ్య పార్క్ నుండి ఇందిరాపార్క్ వరకు జరిగే మహార్యాలీలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం గ్రామ, మండల, నియోజకవర్గ మరియు వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అదేవిదంగా అనుబంధ సంఘాలనాయకులు కుల సంఘాల నాయకులు పార్టీలకతీతంగా బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుల గణన మార్చ్‌ను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, చెన్నారావుపేట మండల ఇన్చార్జ్ చెన్నూరి రవి కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శులు ఒడపెల్లి రమేష్ మేర, శీరంశెట్టి రాజేందర్, బేతి భాస్కర్, గాండ్ల శ్రీనివాస్, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, కొలిపాక సుధాకర్‌లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పోషకాల ఆహారంతోనే పిల్లల ఎదుగుదల

**-మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**-అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ప్రీస్కూల్ విద్య**

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లల ఎదుగుదల ఉంటుందని మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. సోమవారం కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ దేవరాంపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో విహెచ్ఎస్ఎన్‌డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సిడిపిఓ రాధిక రెడ్డి హాజరై చిన్నారుల బరువు, ఎత్తును చూశారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలు, ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలను గుర్తించారు. వారికి అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే బాలామృతం తినిపించాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి డాక్టర్ వందన హాజరై పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేశారు. పిల్లలకు ఎప్పటికప్పుడు టీకాలు ఇప్పించాలన్నారు. సరైన సమయంలో టీకాలు ఇప్పించడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. హెచ్ఈఓ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు అందరూ ఊరిలో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు రోజువారి ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలని సిడిపిఓ రాధిక రెడ్డి వివరించారు. 2 1/2సంవత్సరాలు నిండగానే పిల్లలందరినీ అంగన్‌వాడీ సెంటర్‌కు పంపాలని చెప్పారు. సెంటర్‌లలో నాణ్యమైన ప్రీస్కూల్ విద్యను అందిస్తున్నామని వివరించారు. అంగన్‌వాడీ సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వీణ, పోషణ్ అభియాన్ బిసి స్వప్న, ఏఎన్ఎం రజిత, అంగన్‌వాడీ టీచర్స్ కమలాదేవి, అన్నపూర్ణ, రోజా, ఆశాలు సరిత, జ్యోతి, హెల్పర్ రజిత, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**-కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్**

**-కాటారంలో ప్లాస్టిక్ బూతంపై అవగాహన**

**-కాటారం కూడలిలో స్వచ్ఛత హీ సేవపై ర్యాలీ**

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*




గ్రామాలల్లో స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి వ్యాపార కూడలిలో ప్లాస్టిక్ మహమ్మారి వేషాధరణలో అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల జరిగే అనార్థలను ప్రజలకు అవగాహన కల్పించారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరూ కూడా ప్లాస్టిక్ వస్తువులను అమ్మవద్దని, కొనవద్దని సూచించారు. ఎవరైనా వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, ఇతరత్రా వస్తువులు విక్రయించినట్లైతే జరిమానా విధించి చర్యలు చేపట్టడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ తెలిపారు. గ్రామాలు స్వచ్ఛత దిశలో పయణించాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండా బట్ట సంచులను వాడి పర్యావరణానికి హనీ కలుగకుండా చూసుకోవాలని అన్నారు. కాటారం గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ డిఏలు, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**-సిపిఎస్‌ను రద్దు చేసి పాత ఫెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**-డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రమణా రెడ్డి**

**-కాటారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం**

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలిసిన పెండింగ్ డిఏలు, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత ఫెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పి.రమణా రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డిటిఎఫ్ కాటారం మండల అధ్యక్షులు పి.రాజేషం ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ముఖ్య అతిధిగా హాజరయిన జిల్లా అధ్యక్షులు రమణా రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో ఆవేదనతో పెండింగ్ డిఏల కొరకు ఎదురుచూస్తు నిరాశ చెందుతున్నారని, గత ప్రభుత్వంలో మాదిరిగా ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు విద్యారంగ సమస్యలతో పాటు ఆర్థికపరమైన అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో చాలా ఇబ్బందులు అవుతున్నాయని, వెంటనే తాత్కలిక ప్రాతిపదికన విద్యావాలంటీర్లను నియమించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పాఠశాలల్లో ఉన్న అసౌకర్యాలను లేకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, సంజీవరెడ్డి, మోహన్‌లతో పాటు సీనీయర్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతాపగిరి అంగన్‌వాడీలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



కాటారం మండలం ప్రతాపగిరి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ మాసం, విహెచ్ఎస్ఎన్‌డి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లలకు బరువులు తీసి వారు ఎస్థాయిలో వారికి ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో వివరించారు. పిల్లలకు ప్రీస్కూల్ విద్యా విధానం వల్ల ఉపయోగాలను వివరించారు. అలాగే పిల్లలకు ఇవ్వవలసిని వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, డివార్మింగ్, విటమిన్–ఏ సిరప్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివరాణి, ఏఎన్ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఆశావర్కర్ స్వరూప, అంగన్‌వాడీ హెల్పర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ముమ్మరంగా బిజేపి సభ్యత్వ నమోదు

*చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం ముమ్మరంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రముఖ్ డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అవిరల కృషి చేస్తున్నట్లు చెప్పారు. భారత ఔన్నత్యాన్ని ప్రధాని మోడీ ప్రపంచ దేశాలకు చాటుతున్నటుకల పేర్కొన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీకి మద్ధతుగా 8800002024నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇచ్చి మద్ధతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో బిజేపి సీనీయర్ నాయకులు గుండా సురేష్, మండల ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి ప్రభాకర్, నాయకులు గుర్రపు రవి, సదానందం, పరకాల రఘు, కత్తుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

*చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



ద్విచక్ర వాహనం అదుపుతప్పి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మధురకవి దినేష్(30) అనే యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జడల్‌పేట గ్రామ శివారు భీష్మనగర్ మూలమలుపు వద్ద ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపేట గ్రామానికి చెందిన మధురకవి దినేష్ మోటారు సైకిల్‌పై డెలీవరి బాయ్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. విధులను ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో భీష్మనగర్ మూలమలుపు వద్దకు రాగానే ఎదరుగా వస్తున్న కారు లైట్ల వెలుతురుకు ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న మిషన్ భగీరథ ఏరువాలకు బలలగా తగలడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. తన స్నేహితుల ద్వారా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు దినేష్ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి దామోదర స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ చెప్పారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభిస్తాయి..

**-కొత్తపల్లి, సుందర్‌రాజ్ పేటలో ఘనంగా పోషణ్ మా**

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభిస్తాయని కొత్తపల్లి, సుందరాజ్‌పేటకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. సోమవారం కాటారం మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుందరాజ్‌పేట 1, 2, కొత్తపల్లి నాయకపు గూడెంకు సంబంధించిన కేంద్రాలలో ఘనంగా పోషణ్ మా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ..మంచి ఆహారం తీసుకోవడం ద్వారా పోషణ లభిస్తుందని, అందుబాటులో ఉన్న ఆకుకూరలు, కూరగాయాల ద్వారా లభించే పోషకాల గురించి అంగన్‌వాడీ టీచర్లు కుంభం శ్రీలత, గాదె సులోచన, అజ్మీరా రేణుక, ఏఎన్ఎం టి.నాగరాణిలు వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహర పదార్థాల గురించి తల్లులకు వంటకాల పరిచయం చేసి చూపించారు. అక్షరాభాస్యంను సోదారి శ్రేయాన్స్ కార్తీక్‌లకు చేశారు. అదేవిధంగా ప్రీస్కూల్ విద్య పట్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఆయాలు రమ, రజిత, ఆశావర్కర్స్ పార్వతి, సుజాత, గర్భవతులు, బాలింతలు, స్కూల్ టీచర్స్, కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.



# ఉపాధి కల్పనకు సత్వర చర్యలు చేపట్టాలి

## -పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*హనుమకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:* పరకాల నియోజకవర్గ పరిధిలో యువతకు, మెగా టెక్స్‌టైల్ పార్కు కోసం భూములిచ్చిన వారికి ఉపాధి కల్పించేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో పరకాల నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్‌మేళా, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో సంగెం, గీసుగొండతో పాటు ఇతర మండలాల స్థానికులకు ఉపాధి కల్పన తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు టెక్స్‌టైల్



పార్కు కోసం భూములు ఇచ్చిన వారి నుండి మొత్తం 3836 మంది ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారికి వివిధ సంస్థలలో ఉపాధి కల్పనకు పూర్తిస్థాయి నివేదికను అధికారులు రూపొందించాలన్నారు. ఉపాధి కల్పనపై రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు. వివిధ పరిశ్రమల్లో విడతల వారిగా ఉపాధిని కల్పించాలన్నారు. 18 నుండి 35 ఏళ్ల వయసు వారికి ముందుగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, తదుపరి మిగతా వయసుల వారికి ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వివిధ ఉపాధి అవకాశాలకు వచ్చిన దరఖాస్తులలో అర్హతను ముందుగా పరిగణలోకి తీసుకొని వారి జాబితాను సిద్ధం చేస్తే వివిధ సంస్థలలో ఉపాధి అవకాశాలు, కల్పించేందుకు మార్గం సుగమమౌతుందన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సెట్విన్ ఎండి మన్మోహన్, పరిశ్రమలు, ఉపాధి కల్పన, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## అను బోటిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*హనుమకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



హనుమకొండ చౌరస్తా సీపీ రెడ్డి కాంప్లెక్స్‌లో సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బోటిక్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీరెడ్డి కాంప్లెక్స్‌లో అనుబోటిక్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం సంతోషకరమని మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు అనూష మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ నగరంలో లేటెస్ట్ మోడ్రన్ ఫ్యాషన్ డిజైనర్స్, కంప్యూటర్ ఎంబ్రాయిడర్స్, మగ్గం వర్క్స్ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన మాస్టర్లతో లేటెస్ట్ ఫ్యాషన్ డిజైనర్స్ సౌకర్యం కలదని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు.

## కలెక్టరేట్ ఎదుట డిహెచ్ పిఎస్ ధర్నా

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*




దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ దళితులపై అత్యాచారాలు దినదినం దేశంలో కానీ రాష్ట్రంలో కానీ పెరిగి పోతున్నాయని, వీటి వల్ల కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రత్యేకమైనటువంటి చట్టం తీసుకురావాలని ఆయన కోరారు. ఇవన్నీ ఇలా పెరిగిపోవడానికి కారణం దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులను నీరు గార్చడం ద్వారా పెరిగి పోతున్నాయన్నారు. అందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులను ముమ్మరం చేసి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటే గాని దళితులపై జరుగుతున్నటువంటి దాడులు అంటరానితనాలు ఆగిపోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దళజత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి, శంకర్‌నాయక్, కొట్టె వెంకటేష్, బొడిగె కమలాకర్, వనజ, లత, రాణి, తిరుమల, కవిత, సరోజన కొమురమ్మ, శాంత సుశీల, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

### -పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించి వారి భవిష్యత్‌ను ఉజ్వలమయం చేసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య డిగ్రీ కాలేజ్(సీడీసీ)లో నిర్వహిస్తున్న టెక్నోవిస్టా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడంలో ఈ కార్యక్రమం విద్యార్థులకు వేదిక అని ఎమ్మెల్యే అభివర్ణించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరు రాణించాలని, ఈ కార్యక్రమం ద్వారా మీరు కూడా అన్ని రంగాల్లో ప్రతిభ చూపిస్తూ దేశ భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలని, సాంకేతిక పరమైన ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా పనిచేయడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయం

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

పార్టీలకు అతీతంగా పనిచేయడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సంగెం మండల పరిధిలోని పెద్దతండా గ్రామానికి చెందిన 30మంది బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజాసంక్షేమం కోసం పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు పక్షపాత రైతులు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తుందని, ఇందులో ఎలాంటి సందేహం సంశోభ భారం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ప్రజాఫలాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల దొర పాలనలో వారి పార్టీ అనుచరులకే సంక్షేమ ఫలాలు అందించారని, నాడు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పది సంవత్సరాలు మనోవేదనకు గురయ్యారని ఆయన ఆవేదన చెందారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రజాపాలన అలాకాదని, ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తుందని, ఇకముందు అనేక పథకాలు రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు అందరికి అందేలా పనిచేయాలని సూచించారు. సీనియర్ నాయకులు, జూనియర్ నాయకులు కొత్త పాత తేడా లేకుండా గ్రామ స్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సమన్వయం చేయాలని సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు పాటించాలని, వారిని గౌరవించాలని ఏ కార్యక్రమమైనా వారికి తెలిపి చేయాలని, రాబోయే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెసన పార్టీ గెలుపే లక్ష్యంగా అందరు కలిసి సమన్వయంతో పనిచేసినా అవసరం ఉందని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయడంకా మోగిస్తుందని, అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో, ఓర్పుతో ప్రజలతో మమేకమై వార్డు మెంబర్లు, సర్పంచ్‌లను అధిక మెజార్టీతో గెలిపించే దశగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వివిధ గ్రామాల, మండల నాయకులు పాల్గొన్నారు.



## ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*హనుమకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆయా శాఖల ఉన్నతాధికారుల ప్రజావాణిలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 139 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డీఆర్వో వైవి గణేష్, హనుమకొండ పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కే.నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చెస్ విజేత విద్యాధన్

*ప్రభాతవార్త- సుబేదారి:*



వరంగల్ నగరంలోని కన్నా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 15 పోటీలలో మాస్టర్‌జీ పాఠశాల విద్యార్థి గుర్రపు విద్యాధన్‌గౌడ్ ఛాంపియన్ షిప్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలకు మరో వంద మంది హాజరుకాగా ఐదు రౌండ్లు జరిగిన పోటీలలో ప్రత్యర్థులపై పనిచేసేదిస్తూ ఆ విద్యార్థి ఛాంపియన్షిప్ సాధించాడు. ఈ సందర్భంగా చెస్ అకాడమీ డైరెక్టర్ కన్నా విద్యార్థిని సత్కరిస్తూ గొప్ప భవిష్యత్ ఉందన్నారు. ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కొనియాడారు.

# ముక్కిడి పోషమ్మ ఇసుక క్వారీ ఏకగ్రీవ ఎన్నిక

### అధికారికంగా ప్రకటించిన ఎన్నికల అధికారి

**మంగపేట సెప్టెంబర్23, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీముక్కిడి పోషమ్మ ఆదివాసీ (ఎస్టీ) ఇసుక, మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తాళ్ళూరి క్రిష్ణమూర్తి ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని సొసైటీ సభ్యులకు సోమవారం అందించారు. మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శ్రీముక్కిడి పోషమ్మ ఆదివాసీ (ఎస్టీ) ఇసుక, మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహాకార సంఘం లిమిటెడ్‌ను ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు వారు పేర్కొన్నారు. తిమ్మంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదివాసీ ఎస్టీ ఇసుక మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహాకార సంఘం మొక్క పాలక మండలి ఎన్నికలను తెలంగాణా రాష్ట్ర సహాకార ఎన్నికల అధికారి ఈనెల 23న ఎన్నిక నిర్వాహణ జరగాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అందులో బాగంగా అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ తాళ్ళూరి క్రిష్ణ మూర్తి ఎన్నికల అధికారిగా నియమించింది, ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఈనెల 13వ తేదిన 9మంది నామినేషన్లు వేయగా ఎన్నికల నియమావళి ప్రకారం ఈనెల 17తేది వరకు ఎలాంటి నామినేషన్లు రాలేదు. ఈఎన్నికల



అధికారి నామినేషన్లు వేసిన 9ధరఖాస్తులను పరిశీలించి ఏకగ్రీవంగా ఎన్నికు నట్లుగా సోమవారం ప్రకటించారు. ఎన్నికయిన పాలక మండలి సభ్యులు, అధ్యక్షులుగా కల్తీ మదుసూధనరావు, ఉపాధ్యక్షులు కెక్కెం జగదీష్, కార్యదర్శిగా పాయం రమేష్, బోర్డు డైరెక్టర్లుగా లొట్టి వెంకట నారాయణ, లోడిగ మధుకర్, పాయం ఆదినారాయణ, కోరె మోహన్‌రావు, శ్యామల, శారద, అల్లెం కమల వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఎన్నికల అధికారి తాళ్ళూరి క్రిష్ణమూర్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రకటించారు.

## ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్
### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్



**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ లు ప్రభుత్వాన్ని కోరారు. ములుగు జిల్లాలో సభ్యత్వ నమోదు ప్రక్రియను గోవిందరావుపేట మండలంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను అధ్యక్షుడు బానోతు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా సంఘం బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉంటేనే తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తారని అన్నారు. ప్రాథమిక పాఠశాల పనిచేసే ఎస్జీటీ ఉపాధ్యాయులకు రాబోయే శాసన మండలి ఎన్నికలో ఓటు హక్కు కల్పించే విధంగా ఎన్నికల కమీషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం చేసి ప్రతి ఉపాధ్యా యుడు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలికి పోటీ చేసే అభ్యర్థికి ఓటువేసే అవకాశాన్ని కలిగించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్క రించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి,తాడ్వాయిమండల అధ్యక్షుడు కందికరాజు పాల్గొన్నారు.

## గొల్లాల గుడిని పరిశీలించిన బిజెపి నాయకులు

### దుండగులను పోలీసులు గుర్తించాలి
### రామప్ప ఉప ఆలయాలకు రక్షణ కల్పించాలి
### బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

**వెంకటాపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** రామప్ప గుడి ఉప ఆలయాలకు రక్షణ కల్పించాలని, గొల్లాల గుడిని గుప్తనిధుల కోసం ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ఎండోమెంట్ ఇంచార్జ్ కన్వీనర్ గంగిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. రామప్ప దేవాలయం ఉప ఆలయమైన గొల్లాల గుడిని గుప్తనిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టారని ఇది దారుణమైన విషయమని ఆయన తెలిపారు. దుండగులను పోలీసులు గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రామప్ప ఉప ఆలయాలకు పురావస్తు శాఖ రక్షణ



చర్యలు తీసుకోవాలని, వాచ్ మెన్‌లను నియమించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, దొంతిరెడ్డి రవిరెడ్డి, భూక్య జవహర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు, ఆలయ పరిరక్షణ సమితి కన్వీనర్ ఆకిరెడ్డి రామోహ్మాన్ రావు, నర్సింగరావు, కొత్త వీరాస్వామి, రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలన పోయి... ప్రజాపాలన వచ్చింది

### హైడ్రా చర్యలు అభినందనీయం
### ధరణీ లోపాల మార్పు సర్వం సిద్ధం
### కాంగ్రెస్తో కలిసి స్థానిక ఎన్నికలకు : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సోమవారం రోజున తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానాన్ని ఎమ్మెల్సీ కోదండరాం సందర్శించగా ఈఓ కిషన్‌రావు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే ముడుపు కట్టానని వ్యక్తిగతం కాదని నిరంకుశ పాలన పోయి ప్రజాపాలన వచ్చిన తర్వాత వీరభద్రుడు అనుగ్రహం లభించి ముడుపు విప్పానని అన్నారు. తెంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో రాజకీయ మార్పులు జరగాలని ప్రజలే కేంద్రంగా పాలన జరగాలని సూచించారు. ధరణిలో 26 తప్పులు ఉన్నాయని సవరించి పేద భూముల హక్కు చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి అక్రమ నిర్మాణాలను తొలగించే హైడ్రా పనులు ఆహ్వానించి తగిందని అభినందించారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను మరిచారని ఈ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటుందని అన్నారు. దేవాలయంలో విధులు నిర్వర్తించే అర్చకుల జీతభత్యాలపై స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి ఎండోవమెంట్స్ చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య, చెప్యాల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, చంద్రశేఖర్ గుప్తా, యాటపోలు శ్రీనివాస్, డాక్టర్ ఏదులాపురం, తిరుపతి, చిదురాల స్వరూప, శారద, స్వర్ణలత తదితర జేఏసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## ఎంపీడీఓ ఆదేశంతో వెలుగుతున్న వీధి దీపాలు

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### సీనియర్ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్



**వెంకటాపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఎంపీడీఓ, స్పెషలాఫీసర్ రాజు ఆదేశం మేరకు గత నాలుగు రోజులుగా పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నారు.గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలకు గతంలో ఏర్పాటు చేసిన వీధి దీపాలు వెలుగకుండా పోయాయి. దీనితో గ్రామంలో కారు చీకట్లు కమ్ముకున్నాయి. గ్రామంలో వీధుల వెంట పాములు, తేళ్లు తిరుగుతుండటంతో వీధి దీపాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి వీధి దీపాలు అత్యవసరంగా భావించి ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడంతో ఆయన గత నాలుగు రోజుల నుండి పంచాయతీ సిబ్బందితో వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనితో గ్రామంలో రాజేశ్వర్ రావుపల్లె, పూసబేర్లపల్లె తదితర ఆవాస ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారి వెంట వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రహదారిపై ఆటోడ్రైవర్లు భద్రత నియమాలు పాటించాలి

### పసర ఎస్ఐ కె. కమలాకర్
### మండలంలోని ఆటో డ్రైవర్లు, యజమానులతో సమావేశం



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** రహదారిపై ఆటోలు నడిపేటప్పుడు భద్రతా నియమాలను ఆటో డ్రైవర్లు, యజమానులు పాటించాలని సోమవారం నాడు పసర ఎస్ఐ కె. కమలాకర్ సూచించారు. మండల కేంద్రంలో నూట నలభై ఆటో యజమానులకు, ఆటోడ్రైవర్లు, ఇరువై రెండు టాటా మ్యాజిక్‌ల యజమానులు డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఆటోలకు, మ్యాజికులకు ముందు, వెనక భాగన పసర పోలీస్ స్టేషన్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఎస్సై కె. కమలాకర్ మాట్లాడుతూ, ప్రతి ఆటో డ్రైవర్‌కి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని అన్నారు. రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్ లైసెన్సు తప్పనిసరి ఉండాలన్నారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఎక్కువ మంది ప్రయాణీకులతో ప్రయాణం చేయరాదన్నారు. రోడ్డు బాగా లేని స్థలాల్లో నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. ప్రయాణీకుల రక్షణ మొదటి ప్రధానిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టును నడిపించాలి

ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహమూర్తి
ఏపిఓకు వినతి పత్రం అందజేత
ఐటీడీఏ అధికారులు గిరినేతరులకు కొమ్ము కాస్తున్నారంటూ ఆరోపణలు
గ్రీవెన్స్‌లో వివిధ శాఖ అధికారులు గైర్హాజర్‌పైన అసహనం



**ఏటూరినాగరాం ఐటీడీఏ, ప్రభాతవార్త :** ఆదిమ తెగల సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడాల్సిన ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ గిరిజనేతరులకు కొమ్ము కాస్తోందని ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి విమర్శ నాస్త్రాలు జులిపించారు. ఐటీడీఏ పాలకవర్గం గిరిజనాభివృద్ధిని విస్మరిస్తోందని మండి పడ్డారు. సోమవారం గిరిజన దర్బార్‌లో పలు సమస్యలపైన సహాయ ప్రాజెక్ట్ అధికారి భీమ్‌రావుకు నర్సింహమూర్తి వినతి పత్రం అంజేశారు. గిరిజనుల భూములను ఎల్టిఆర్ చట్టాన్ని రక్షించడానికి ఏర్పాటు చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టును సక్రమంగా నడిపించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టును నడిపించకపోవడం కారణంగా గిరిజన ప్రాంత భూములు గిరిజనలు భూములు వలస గిరిజనేతరుల హస్తగతం అవుతున్నాయని తెలిపారు. గిరిజనులకు న్యాయ సహాయం అందించేందుకు ఎస్డీసీ కోర్టు ఉన్నప్పటికీ రాజకీయ జోక్యంతో ఆ లక్ష్యం నీరుగారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన కేసుల పైన విచారణ జరపాలని కోరినారు. మాతా శిశు సంరక్షణ శాఖలో అన్ని మండలాల్లో స్టాఫ్ నర్సులుగా పని చేయుటకు గిరిజనేతరులను తీసుకున్నారని దరఖాస్తులో పొందుపరిచారు. ఇది గిరిజన చట్టాలకు విరుద్ధం అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనులను సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించాల్సిన గిరిజనాభివృద్ధి సంస్థ గిరిజనేతరులకు కొమ్ము కాయడం ఏమిటని ప్రశించారు. గిరిజన తెగల ఉపాధికి ఐటీడీఏ అధికారులు గండి కోడుతున్నారని మండి పడ్డారు. ఇప్పటికే ఆదిమ తెగల్లో నిరక్షరాస్యత, నిరుద్యోగం రాజ్యమేలుతోందని అన్నారు. ఉపాధి అవకాశాలు లేక వలస బాట పడుతున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో పనిచేసే మాతా శిశు సంరక్షణ విభాగంలో పనిచేస్తున్న అధికారుల్లో తీవ్ర అలసత్వం ఉందన్నారు. అన్ని గ్రామాలను వీరు సందర్శించడం లేదన్నారు. డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ దీని పైన దృష్టి పెట్టాలన్నారు. గ్రీవెన్స్‌లో వివిధ శాఖల అధికారులు లేకపోవడం పైలన ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఐటీడీఏ అధికారుల్లో క్రమశిక్షణ, బాధ్యత కొరవడినాయని అన్నారు. గిరిజనులపైన చిత్త శుద్ధ అధికారుల్లో ఏమాత్రం లేదన్నారు. గ్రీవెన్స్ కు వచ్చిన గిరిజనులు వివిధ శాఖల అధికారులు లేకపోవడంతో అయోమయానికి గురైనట్లు తెలిపారు. జిల్లా గిరిజన మంత్రి ఉన్న చోట ఈ విధంగా జరగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గిరిజన మంత్రి సీతక్క ఏటూరునాగారం ఐటీడీఏను ప్రక్షాళన చేసి బాగు చేయాలని ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో మహేష్ కృష్ణమూర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన కలప స్మగ్లింగ్ దొంగలు....!





బందాల, పోచాపురం నుండి యథేచ్ఛగ కలప రవాణా
రేంజర్ సత్తయ్య ఆధ్వర్యంలో మకాం వేసిన సిబ్బంది
కలపతో పస్రకు వస్తున్న టాటా మ్యాజిక్‌ను అడ్డుకున్న సిబ్బంది
పట్టుబడిన వాహనం, ఒక వ్యక్తి
అడవిని నరికితే జైలు శిక్షే : రేంజర్ సత్తయ్య

**తాడ్వాయి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** అడవిలోని చెట్లను నరికి దుంగలను విక్రయిస్తూ కొందరు యువకులు పబ్బం గడుపుకుంటున్నారు. జల్సాలకు అలవాటుపడిన యువకుల ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయింది. గత కొద్ది రోజులుగా యథేచ్ఛగా అక్రమ కలప రవాణా జరుగుతోంది. ఆ నోటా, ఈనోటా ఈ విషయం కాస్త అటవీశాఖ రేంజర్ కోట సత్తయ్య చెవిన పడింది. ఈ కలప స్మగ్లింగ్‌ను ఎలాగైన అరికట్టాలని అప్రమత్త మయ్యారు. బందాల, పోచాపురం నుండి కొడిసెల మీదుగా పట్టణాలకు వాహనాలల్లో పోతుందని పక్కా సమాచారం తెలిసింది. ఏ సమయంలో ఎన్ని గంటలకు రవాణా అవుతుంతో తెలుసుకున్నారు. తమ బలగాలతో వాహనాల్లో కొడిసెల చెక్ పోస్టు వద్ద మకాం వేశారు. ఎవరూ లేరనే ఉద్దేశంతో ఇద్దరు యువకులు కొడిసెల నుండి బందాలకు సమాచారం అందించారు. కలప దుంగలతో టాటా మ్యాజిక్ వాహనం బయలుదేరింది. కొడిసెల చెక్ పోస్టు వద్ద అటవీశాఖ మకాం వేసిన విషయం వీరికి తెలియదు. వాహనం అక్కడికి రాగానే అటవీశాఖ అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. వాహనం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో ఒక వ్యక్తి కలప దుంగలతో ఉండి పట్టుబడ్డాడు. వాహనం , కలప దుంగలను రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి జైలుకు పంపారు. రేంజర్‌తో పాటు వచ్చిన ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బివోలు బేష్‌క్యాంపు సిబ్బందిన రేంజర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిని నరికి వేసి కలప స్మగ్లింగ్ చేస్తే ఏ నాటికైనా పట్టుబడతారని హెచ్చరించారు. జల్సాలకు అలవాటు పడి బంగారు జీవితాన్ని జైలుపాలు చేసుకోవద్దని సూచించారు. మిమ్మల్ని కని పెంచిన తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, వాటిని నెరవేర్చే బాధ్యత మీపై ఉందని గుర్తుంచుకోవాలని సూచించారు.



ఏటూరునాగారం వార్త

## ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఏపివోకు వినతిపత్రం అందజేసిన జేఏసీ నాయకులు



**ఏటూర్‌నాగారం,సెప్టెంబర్23,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈనెల 27 నాటికి పరిష్కరించాలని ములుగు జిల్లా టిడబ్ల్యూ ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పాడియా గంగా, మడె నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోడెం కృష్ణ ప్రసాద్ , గొప్ప సమ్మారావు, పోడెం సమ్మయ్య, అజ్మీర రాజు, మైపతి సంతోష్, ఈసం రమేష్ , పోరిక శ్రావణ్, జబ్బ రవి, భానోత్ శ్రీనులు డిమాండ్ చేశారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో ఏపీవో భీమ్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడబ్ల్యూ ఉపాధ్యాయ పథోన్నతులు, బధిలీల్లో జరిగిన అవకతవకలపై మరియు ఫెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ గత నెలలో ఐటిడిఏ డీడీ పోచంకు మరియు పీవో చిత్రా మిశ్రాలకు వినతిపత్రాలు అందజేసి నెలలు గడుస్తున్నా సమస్యలు పరిష్కరించలేదని, ఇకనైనా తమ సమస్యలను ఈనెల 27లోగా పరిష్కరించాలని లేని పక్షంలో ఐటిడిఏ ఎదుటఈనెల 28న ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా, ఆందోళనలు చేపడతామని వారు అన్నారు. బధిలీలు, పథోన్నతుల ప్రక్రియ ముగిసి నెల రోజులు గడిచినా సమస్యలు పరిష్కరించాల్సిన ఐటిడిఏ డీడి బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో 30/70 నిష్పత్తిలో పథోన్నతి కల్పించాలని, బధిలీల్లో బ్లాక్ చేసిన పోస్టుల వల్ల నష్టం జరిగిన సీనియర్ ఉపాధ్యాయులకు సర్దుబాటు చేసి న్యాయం చేయాలని జిపిఎస్. పాఠశాలలో సింగిల్‌గా ఉండి బధిలీ అయిన ప్రతి ఉపాధ్యాయుడిని రిలీవ్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కె సతీష్, రమేష్, సమ్మయ్య, సీఆర్‌టి ములుగు జిల్లా అధ్యక్షులు కొండ రామయ్య, రాము తదితరుల పాల్గొన్నారు.

## ప్రజా గ్రంథాయలంను సందర్శించిన మంత్రి పొన్నం

గ్రంధాలయ అభివృదద్ధికి కమిటీ సభ్యుల వినతి పత్రి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** ముల్కనూర్ ప్రజ గ్రంథా లయమును మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. సోమవారం రోజున ముల్కనూర్ ప్రజా గ్రంధాలయ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రంధాలయ కమిటీ సభ్యులు డాక్టర్ ఏదులాపురం తిరుపతి తాళ్లపల్లి వీరేశం స్వాగతం పలికి అనంతరం సన్మానించి గ్రంధా లయ అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టంపల్లి ఐలయ్య కొలుగురి రాజు ఊసకోయిల ప్రకాశ్ ఆదర్ రవీందర్ చంద్రశేఖర్ గుప్తా మాజీ వైస్ ఎంపీపీ ఏర్రజా పిడిశెట్టి కనకయ్య యాటపోలు శ్రీనివవాస్ చిదురాల స్వరూప శారద స్రవంతి గజ్జల సురేష్ గజ్జల రమేష్ దుస్తరి కిషోర్ కాలేరు శ్రావణ్ మీసం మహేష్ మాడుగుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన మేడారం రోడ్డు...!

మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
జాతరకు వచ్చే భక్తులకు తప్పని అవస్థలు
ఆర్ అండ్ బి అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు

**తాడ్వాయి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** మేడారం రోడ్లు ధ్వంస మవుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలగలంచ రోడ్డు కొట్టుకుపోయి వాహనాలు నడవటంలేదు. పెద్ద పెద్ద వాహనాలు మరియు లారీలను, తాడ్వాయి నుండి మేడారం మీదుగా మళ్లించారు. లారీలు, అధిక బరువుగల కంటైనర్‌లు వెళ్తున్నాయి. దీంతో రోడ్డంతా ధ్వంసమై కందకాలు ఏర్పడ్డాయి. ఆర్టీసి వైంజక్షన్ నుండి ఇంగ్లీష్ మీ డియం పాఠశాల వద్ద పెద్దగా ప్రమాదకరమైన కందకం ఏర్పడింది. జాతరకు వాహనాల్లో వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు తగ్గి నెల రోజులు దాటినప్పటికీ ఆర్అండ్ బి అధికారులు రోడ్డు వైపు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవంటున్నారు. ఈ శాఖ అధికారులు ఉన్నట్లా లేనట్లా అనే విధంగా వ్యవహరిస్తున్నారు. మూడు నాలుగు ప్రదేశాలలో రోడ్లు మరమ్మతుకు గురయ్యాయి. కందకాల నుండి భక్తుల వాహనాలు వస్తే టైర్లు పాడై ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు. అధికారులు మాత్రం ఇప్పట్లో రోడ్ల మరమ్మతులు చేసే విధంగా లేనట్లున్నారు. మళ్లీ మహా జాతర వస్తేనే పాడైన రోడ్లు అధికారులకు కనిపిస్తాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు వందలాది భక్తులు పొరుగు రాష్ట్రాల నుండి మేడారం వస్తున్నారు. దేవతలను దర్శించుకొని అంతకు ముందు జంపన్న వాగులో స్నానాలు చేసుకొని, చెట్ల కింద వంటా వార్పు చేసుకొని తిని మరుసటి రోజు వెళ్తున్నారు. బుధ, గురు వారాలే కాకుండా ఆదివారం సెలవు దినం కావడంతో మేడారంలో ఇసుక వేస్తే రాలని విధంగా వాహనాలు ఉంటున్నాయి. రోడ్లన్నీ వాహనాలతో నిండి ఉంటున్నాయి. రోడ్లు పాడై పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



# విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత

## పల్లె దవఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, ప్రభాతవార్త**

గత ప్రభుత్వాల కంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సోమవారం మండలంలో పర్యటించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కోనాపురం, పాపయ్యపేట గ్రామాల్లో ఉన్నటువంటి నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే అమీనాబాద్ మోడల్‌పాఠశాలలో రూపాయలు 30లక్షల వ్యయంతో నిర్మించనున్న డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. చివరగా రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. మెరుగైన వైద్యం నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మోడల్ పాఠశాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అయినప్పటికి తాము విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. అలాగే ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. ఇందుకు నర్సంపేట నియోజకవర్గంలో తగిన వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకూడదని, దశల వారిగా ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు.

**ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం....**

కాగా మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం పలికారు. అమీనాబాద్ మోడల్ పాఠశాలలో గత ప్రిన్సిపాల్, ప్రస్తుత ప్రిన్సిపాల్‌లు ప్రసన్నలక్ష్మి, జ్యోతిలు ఎమ్మెల్యేకు బోకే అందించి స్వాగతించారు. అలాగే కోనాపురంలో వైద్యాధికారిణి డాక్టర్ సరోజన సిబ్బందితో కలిసి స్వాగతించారు. కాగా రైతు వేదిక వేద్ద తహసీల్దార్ ఫణికుమార్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్, వైద్యాధికారిని సరోజ, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, రామానంద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, యూత్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో ఎస్పీ 21మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీ బాధితుల సమస్యలపై చట్టపరంగా విచారణ జరిపి వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత సిఐ, ఎస్ఐలను ఆదేశించారు.

# అధికారులూ ఫీల్డ్ విజిట్ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జిల్లా అధికారులందరూ కూడా ఫీల్డ్‌లెవల్ సందర్శన తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని అదేవిధంగా ఫీల్డ్ లెవల్ సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. పాఠవాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రులు తదితర వాటిని పర్యవేక్షించాలని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. అలాగే ఫీల్డ్ విజిట్ నివేదికను ప్రతినెల 5వ తేదీ వరకు సీపీఓ ద్వారా సమర్పించాలని సూచించారు. అదేవిధంగా గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను పోలీస్, రెవెన్యూ, జిల్లా అధికారులు, సిబ్బంది అందరికి కూడా అభినందనలు తెలియచేశారు. సమీక్ష సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్‌డీవో వెంకన్న, జడ్పీ సీఈఓ సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ ఎల్.శ్రీనివాస్, డీఈవో కె.రాము, డీపీవో స్వరూప, డీఏవో రామారావునాయక్,వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏజన్సిలోని కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**గార్ల, సెప్టెంబర్23 ప్రభాతవార్త:**

ఏజన్సిలో కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని గార్ల గౌడసంఘం కోరింది. సోమవారం ఇల్లందు నియోజకవర్గ స్థాయి సమీక్షసమావేశానికి హజరైన రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గార్ల గౌడసంఘం ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణకవచంను, కల్లుగీత కార్మికులకు పెన్షన్ సౌకర్యం అందించాలని కోరారు. మంత్రి శ్రీనివాసరెడ్డి తక్షణమే స్పందించి వృతిమీద ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తప్పక ఆదుకుంటామని, గీతకార్మికుల సమస్యలను తెలుసుకొని మాదృష్టికి తీసుకరావాలని ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో మంత్రి తక్షణ స్పందనకు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు నడిపించాలి

## ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి.

## ఏపిఓ కు వినతిపత్రం అందింజేత...

## ఐటీడీఏ అధికారులు గిరినేతరులకు కొమ్ము కాస్తున్నారంటూ ఆరోపణలు

## గ్రీవెన్స్ లో వివిధ శాఖల అధికారుల గైర్హాజర్ పైన అసహనం...

**ఏటూరినాగారం ఐటిడిఏ, ప్రభాతవార్త:**

ఆదిమ తెగల సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడాల్సిన ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ గిరిజనేతరులకు కొమ్ము కాస్తోందని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి విమర్శనాస్త్రాలు జులిపించారు ఐటీడీఏ పాలకవర్గం గిరిజనాభివృద్దిని విస్మరిస్తోందని మండిపడ్డారు.సోమవారం గిరిజన దర్బార్ లో పలు సమస్యల పైన సహాయ ప్రాజెక్ట్ అధికారి భీమ్ రావుకు నర్సింహామూర్తి వినతి పత్రం అందజేశారు.గిరిజనుల భూములను, ఎల్టిఆర్ చట్టాన్ని రక్షించడానికి ఏర్పాటు చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు ను సక్రమంగా నడిపించాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు ను నడిపించక పోవడం కారణంగా గిరిజన ప్రాంత భూములు, గిరిజనుల భూములు వలస గిరిజనేతరుల హస్తగతం అవుతున్నాయని తెలిపారు. గిరిజనులకు న్యాయ సహాయం అందించేందుకే ఎస్డిసి కోర్టు ఉన్నప్పటికీ రాజకీయ జోక్యంతో ఆ లక్ష్యం నీరుగారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన కేసుల పైన విచారణ జరపాలని కోరినారు. మాతా శిశు సంరక్షణ శాఖలో అన్ని మండలాల్లో స్టాఫ్ నర్సులు గా పని చేయుటకు గిరినేతరులను తీసుకున్నారని దరఖాస్తులో పొందుపరిచారు. ఇది గిరిజన చట్టాలకు విరుద్ధం అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనులను సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించాల్సిన గిరిజనాభివృద్ధి సంస్థ గిరిజనేతరులకు కొమ్ము కాయడం ఏమిటని ప్రశ్నించారు.గిరిజన తెగల ఉపాధికి ఐటీడీఏ అధికారులు గండి కొడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఆదిమ తెగల్లో నిరక్ష రాస్యత, నిరుద్యోగం రాజ్యమేలుతోందని అన్నారు.ఉపాధి అవకాశాలు లేక వలస బాట పడుతున్నట్లు తెలిపారు.ఐటీడీఏ ఆధ్వర్యంలో పని చేసే మాతా శిశు సంరక్షణ విభాగంలో అన్ని ఏజెన్సీ మండలాల్లో గిరిజనేతరులను స్టాఫ్ నర్స్ లుగా ఐటీడీఏ అధికారులు నియమించారని వారిని తక్షణమే విధుల నుండి తొలిగించాలన్నారు. అర్హత కలిగిన ఆదిమ తెగలను తీసుకువాలని సూచించారు . మాతా శిశు సంరక్షణ విభాగంలో పని చేస్తున్న అధికారుల్లో తీవ్ర అలసత్వం ఉందన్నారు. అన్ని గ్రామాలను వీరు సందర్శించడం లేదన్నారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ దీని పైన దృష్టి పెట్టాలనన్నారు.గ్రీవెన్స్ లో వివిధ శాఖల అధికారులు లేకపోవడం పైన ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఐటీడీఏ అధికారుల్లో క్రమశిక్షణ, బాధ్యత కొరవడినాయని అన్నారు. గిరిజనుల పైన చిత్త శుద్ధి అధికారుల్లో ఏ మాత్రం లేదన్నారు.గ్రీవెన్స్ కు వచ్చిన గిరిజనులు వివిధ శాఖల అధికారులు లేకపోవడంతో అయోమయానికి గురైనట్లు తెలిపారు. జిల్లా గిరిజన మంత్రి ఉన్న చోట ఈ విధంగా జరగడం హాస్యాస్పదం గా ఉందన్నారు. గిరిజన మంత్రి సీతక్క ఏటూరునాగారం ఐటీడీఏ ను ప్రక్షాళన చేసి బాగు చేయాలని, ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్బంగా కోరినారు. ఈ కార్యక్రమం లో మహేష్, కృష్ణమూర్తి, రవి పాల్గొన్నారు.








# గ్రామాల్లో జోరుగా సభ్యత్వాల సేకరణ

**కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సభ్యత్వాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తు న్నారు. సోమవారం కాటారం మండలం విలాసాగర్, చింతకాని, దంతెలపల్లి, హమాలివాడలలో సభ్యత్వాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోత్ సుగుణ, చింతకాని మాజీ ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత తెలిపారు. గ్రామాల్లో 400మంది మహిళతో ఇండియన్ కాంగ్రెస్ మెంబర్షిప్‌ని చేపించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో విలాసాగర్ మాజీ సర్పంచ్ అందె సత్యనారాయణ, గ్రామ అధ్యక్షురాలు లక్ష్మీ, జ్యోతి, పప్పుల లక్ష్మీ, చింతకాని గ్రామ అధ్యక్షురాలు తిక్క సమ్మక్క, సువర్ణ, శంకరమ్మ, సత్తన్న, శంకరమ్మ పాల్గొన్నారు.



# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రూ.3,97,96,308 చెక్కుల పంపిణీ**

**రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

నిరుపేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి కొండాసురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ క్రిస్టల్ గార్డెన్‌లో జరిగిన చెక్కులపంపిణీ కార్యక్రమంలో మంత్రి సురేఖ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్దిదారులకు రూ.3,97,96,308ల సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబర్ 2న డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులు ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, 104, 108 వాహనాల ద్వారా లక్షల మంది ప్రాణాలు రక్షించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వమని, స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రెండు పడకల గదుల ఇండ్లను కూడా అర్హులకు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, కావేటి కవిత, ముష్కమల్ల అరుణ సుధాకర్, పుర్కాన్, సోమిశెట్టి ప్రవీణ్, బాలిన సురేష్, సీనియర్ నాయకులు మడిపెట్టి కృష్ణగౌడ్, చిప్ప వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.








## ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్

**సిబ్బంది విధులకు హాజరు... పనితీరుపై ఆరా**



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

ఇటీవల వార్త పత్రికలో కథనానికి గణపతి నవరాత్రుల కారణంగా కాస్తా ఆలస్యంగా మేయర్ గుండు సుధారాణి స్పందించారు. సోమవారం బల్దియా పరిధిలోని 22వ డివిజన్ దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్‌బెడ్‌ను నగర మేయర్ సుధారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, వారి హాజరు రిజిస్టర్, వాటర్ మానిటరింగ్ సెల్, హెయర్‌బ్లోయర్, ఫిల్టర్ మీడియా సంప్, పంప్‌హౌస్‌లను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధర్మాసాగర్ నుంచి ఫిల్టర్ బెడ్‌కు వచ్చే రా వాటర్‌ను ఫిల్టర్‌బెడ్‌లో నీటిశుద్ధి ప్రక్రియ, క్లోరినేషన్ చేసిన తదుపరి సరఫరా చేసే నీటి నాణ్యతను మేయర్ పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలకు నీటి సరఫరా వేళలు పాటిస్తూ రైల్వేగేట్ అవతలి ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డిఇ రంగారావు, రాజ్ కుమార్, ఏఈలు కృష్ణమూర్తి, హరి, ముజమ్మిల్, హబీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం**

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు



అందజేశారు. ఈ సందర్భంగా విభాగాల వారీగా ఫిర్యాదుల వివరాలు వెల్లడించారు. ఎప్పటిలాగే ప్రజలు అందించిన ఫిర్యాదుల్లో టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా రావడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి తార్కాణం. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సి.రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, హెచ్ఓ కుమార్ గౌడ్, డిసిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిఓ బిరు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## టిపిసిసి చీఫ్‌ను కలిసిన యువజన నాయకుడు కొరవి పరమేష్ పటేల్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ అధిష్ఠానం ఆశీస్సులతో సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో టిపిసిసి చీఫ్‌గా మహేష్ గౌడ్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ యువజన నాయుడు కొరవి పరమేష్ పటేల్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదు

**దేశ ప్రగతిలో ప్రజలు భాగస్వాములు కావాలి**

**పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ**



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

వరంగల్ నగరం 32వ డివిజన్‌లో మహిళా మోర్చ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంయుక్త మోర్చాల ప్రముఖ డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం 18రోజుల్లోనే 4 కోట్ల సభ్యత్వాలు చేసి చరిత్ర సృష్టించిన ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని మహిళా సోదరీమణులకు శుభవార్త తెలుపుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశ పెట్టి చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లుతుందని ప్రగతిని చూసి ప్రజలు బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతూ బిజెపి పార్టీలో సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసుశిల్ప 32వ డివిజన్ అధ్యక్షులు వంచనగిరి రాజ్‌కుమార్, 116వ బూత్ అధ్యక్షులు సామల భానుచందర్, 32వ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఐతం స్వరూప, కార్యకర్తలు వంచనగిరి సాకేత్, బుదారపు అరవింద్, సామల సంధ్య, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ పాలకుల చేతిలో గ్రామాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి

**పులిగిల్లలో అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి**

**నడికూడ,ప్రభాతవార్త:**

గత ప్రభుత్వ పాలకుల చేతిలో గ్రామాలు నిరాధరణకు,నిర్లక్ష్యానికి గురయ్యాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.హన్మకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్ డి ఎఫ్ నిదుల నుండి విడుదల అయిన 15 లక్షల రూపాయలతో చేపట్టినటువంటి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.గ్రామ ప్రజలందరి సమక్షంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు.సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతుందని అన్నారు.గ్రామాలలో ప్రతి వార్డులోలనూ ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిదులు కెటాయించిందని తెలిపారు.గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురదమయమైన గ్రామాలను



నేడు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా ఆరు గ్యారంటీ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి దక్కే విదంగా చేసే భాద్యత నాది అన్నారు.అలాగే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్టుగా ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో రైతులందరికి 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రీడల ఎంపిక పోటీలు

**తరిగొప్పుల, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :** మండలస్థాయి అండర్ 14, అండర్ 17 బాలబాలికల క్రీడాకారుల ఎంపిక సోమవారం స్థానిక జడ్పీ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈక్రీడా పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లాస్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ



విద్యతోపాటు శారీరక, మానసిక ధృఢత్వం ఉన్నప్పుడే ప్రతీ వ్యక్తి అనుకున్న లక్ష్యం సాధించగలరన్నారు. దీనికోసం క్రీడా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలన్నారు. మండల నోడల్ అధికారిణి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు మానసిక ఉల్లాసంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతీ ఒక్కరు క్రీడలపై ప్రత్యేక దృష్టిసారించి శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ బండి భాగ్యలక్ష్మీనమ, మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ పుప్పాల సుమలత, వ్యాయామ ఉపాధ్యాయులు చీటూరు స్వరూప, ప్రజ్ఞాపురం భాస్కర్, ఉపాధ్యాయులు పి.విజయ,గాదెజోసెఫ్, బేబి, మచ్చ చిరంజీవులు, యూసుఫ్‌పాషా, పద్మ, అమర్నాథ్, నాగరాణి, శ్రీనివాస్, అనిత, సుల్తానా, కవితశ్రీ, రవి, వసంత్‌కుమార్, నాగార్జున, యాదగిరి, సారంగపాని, జంగ బాబు, సురేందర్ పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చవద్దు

**తరిగొప్పుల, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :**



రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పుచేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జీడిగం భిక్షపతి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహంసోమవారం నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలు గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరణం చేస్తే ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ పేరు మార్చడం సమంజసం కాదని ఆర్యవైశ్యులను కించపర్చి అవమానించడమే అన్నారు. క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకుని యధావిధిగా పేరును ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం గ్రామ అధ్యక్షుడు బెజగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎం.వేణుగోపాల్, జీ.సుధాకర్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, రామరాజేశం, సంపత్, శ్రీమన్నారాయణ, సతీష్, సత్తయ్య, శివశంక్, శ్రీనివాస్, నరసింహులు, ఉమేష్, శివకుమార్, భాస్కర్,రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**తరిగొప్పుల, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :**



కాంగ్రెస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు పుట్ట అశోక్, మహేష్ తల్లి, కాంగ్రెస్ సీనియర్‌నాయకురాలు పుట్ట యాకమ్మ ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ తరిగొప్పుల సీనియర్ యువనాయకులు బైకాని బాలరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కత్తుల సాయిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి. యాకూబ్, కొయ్యడ రాజు, బత్తుల వెంకటేష్, పూర్ణచందర్, గుజ్జకుంట అంజయ్య, నాగపురి సదానందం, సాయిలు, మల్లేశ్ పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయం పేరుమార్చవద్దని తహసీల్దార్‌కు వినతి

**దేవరుప్పుల, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరులో మార్పుచేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని దేవరుప్పుల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పేరు మార్చి వేరొక వ్యక్తి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించడం సరికాదని, ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలు గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరణం చేస్తే ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ పేరు మార్చడం సమంజసం కాదని ఆర్యవైశ్యులను కించపర్చి అవమానించడమే అన్నారు. క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకుని యధావిధిగా పేరును ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బుక్క రామయ్య, కార్యదర్శి వనమాల శ్రీనివాస్, ఇరుకుల శ్రీనివాస్, వనమాల సోమలింగం, బెలిదె నర్సయ్య, గజ్జి సోమయ్య, బుక్క శ్రీధర్, యామ సంతోష్, రామనారాయణ, శ్రీరంగం, సందీప్ పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుని పేరుపెట్టాలి

**పాలకుర్తి, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :**



తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరుపెట్టాని సోమనాథ కళాపీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రజావానిలో పాలకుర్తి తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డా.మార్గం లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, కాంగ్రెస్‌నాయకులు భూమరంగయ్య, ఎడవెల్లి వెంకన్న, శ్యామ్‌ప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుపేరు మార్చవద్దని వినతి

**పాలకుర్తి, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :** పాలకుర్తి మండలకేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరులో మార్పుచేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని పాలకుర్తి మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు చిదర జగదీష్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలు గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరణం చేస్తే ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ పేరు మార్చడం సమంజసం కాదని ఆర్యవైశ్యులను కించపర్చి అవమానించడమే అన్నారు. క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకుని యధావిధిగా పేరును ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు బోనగిరి రంగయ్య, బజ్జూరి వేణుగోపాల్, దొడ్డ వెంకటేశ్వర్లు, నాగమల్ల సోమేశ్వర్, బోనగిరి కృష్ణమూర్తి, నంగునూరు రవీందర్, చారగొండ్ల ప్రసాద్, రాపాక రమేష్, తమ్మి రాంబాబు, అనంతుల సోమేశ్వరన, ఇమ్మడి వీరన్న, శివ, సంతోష్ పాల్గొన్నారు.





## బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన సదస్సు

**జనగామ టౌన్, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :**



జనగామ జిల్లాకేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ టెలీఫోన్ ఎక్సేచేంజ్ ఆవరణలో వినియోగదారుల అవగాహన సదస్సును సబ్ డివిజనల్ ఇంజనీర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్య అతిథిగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సీఏజీ మెంబర్ శోభారాని, ఏజీఎం దయాకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు సదస్సుకు హాజరైన వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్ నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్ సందేశాలపై అవగాహనతోపాటు బీఎస్ఎన్ఎల్ 4జీ ఆధునీకరణ ప్రాజెక్ట్స్, కొత్తటవర్లు, బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్ బ్యాండ్ సేవలపై పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఈలు రాంప్రసాద్, శ్రీహరి, జెఈ ప్రవీన్, ఎలేందర్, రామచందర్, నరేష్‌లతోపాటు పలు గ్రామాల నుంచి వినియోగదారులు పాల్గొన్నారు.

## 26న మినీ జాబ్ మేళా ఇంటర్వ్యూలు

**జనగామ టౌన్, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :** జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 26 (గురువారం) మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హైదరాబాద్‌లోని ప్రైవేటు సెక్టార్ అపోలో ఫార్మసీ కంపెనీలో 50ఖాళీలు ఉన్నాయని, నెలవారీగా వేతం 11,600 నుంచి రూ.25వేలతోపాటు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు ఉంటాయని, డీ/బి/ ఎం-ఫార్మసీ అండ్ ఎస్ఎస్సీ, ఇంటర్ అండ్ ఏదైనా డిగ్రీ అర్హతలతో 18సంవత్సరాల నుంచి 25సంవత్సరాల లోపు వయసు ఉన్న వారు తమ బయోడేటాతో లేదా రెస్యూమ్‌లతో విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులతో ఈనెల 26వ తేదీ ఉదయం 11గంటలకు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్-8లో జరిగే మినీ జాబ్‌మేళాకు హాజరు కావాలని, సంబంధిత వివరాలకు జె.గీత సీనియర్ అసిస్టెంట్ సెల్ నెం.7995430401ను సంప్రదించవచ్చునన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై చర్యలు తప్పవు

**-ఎస్ఐ సృజన్‌కుమార్**

**దేవరుప్పుల, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :**



సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే తప్పుడు వీడియోలు, పోస్టులుపెట్టడం షేర్ చేయవద్దని, తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని అలాంటి వారిపై చట్ట ప్రకారం చరనయలు తప్పవని దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్టుచేయవద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం అంతర్గత వివరాల గురించి అనవసర పోస్టులు, కామెంట్స్ పెట్టవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్స్‌గ్రాం, టెలిగ్రాం, యూట్యూబ్ సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకోవద్దన్నారు. వీడియోలను ఎడిట్‌చేసి ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా రెండు గ్రూపుల లేదా వర్గాల మధ్య శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య తలెత్తే విధంగా పోస్ట్ చేయవద్దని, గ్రూప్ అడ్మిన్‌లు మెంబర్లు పెడుతున్న పోస్టులు, వీడియోలను గమనించాలని, వేరే గ్రూపుల్లోకి పంపించకూడదని తెలియచేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే శరణ్యం

**-ఏఐఎఫ్ డిడబ్ల్యూ జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ**

*నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

మహిళలను పట్టిపీడుస్తున్న సమస్యల పరిష్కారానికి మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే ఏకైక పరిష్కారమని ఆ దిశలో మహిళా ఉద్యమాలను క్షేత్రస్థాయిలో చేపట్టాలని ఏఐఎఫ్ డిడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్‌డిడబ్ల్యూ జిల్లా విస్తృత సమావేశం గటికె మమత, తుత్తరు రాజక్కల అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగల




రాగసుధ మాట్లాడుతూ మానవజాతి సృష్టికి మూలమైన మహిళలను సామాజికంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అణిచివేస్తున్న పురుషాధిక్య సమాజంలో మహిళ హక్కులను కాలరాస్తూ, పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలను నిలదీసే విధంగా సమాజంలో సగభాగమైన మహిళా లోకం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ క్రమంలో అన్ని రంగాలలో 50శాతం మహిళ రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మనువాద పాలకులు మహిళలను వంటింటి కుందేలుగా అంగట్లో సరుకులుగా చిత్రీకరించి స్వేచ్ఛ సమానత్వం లేకుండా మూఢత్వంలోకి నెట్టివేస్తున్నారని ఇది అత్యంత ప్రయాదకరమని అన్నారు. ఈ సమావేశంలో రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజానాట్యమండలి, విద్యార్థి సంఘాల రాష్ట్ర జిల్లా బాధ్యులు పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, నర్రా ప్రతాప్, కన్నం వెంకన్న, కొత్తకొండ రాజమౌళి, మార్త నాగరాజులు మాట్లాడుతూ మహిళా ఉద్యమాలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకులు గటిక జమున, పేరబోయిన రమ, మంద మల్లికాంబ, మార్త సుధ, జమున, గడ్డం స్వరూప, చొప్పరి పద్మ, పెండ్యాల లలిత, మామిండ్ల వీరలక్ష్మి, ఈక యమున, గణిపాక బిందు, ఈసంపెల్లి గీత తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవ పథకం పై అవగాహన సదస్సు




*నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో జాతీయ సేవ పథకం పై అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ మన కళాశాలలో రెండు యన్ఎస్ఎస్ యూనిట్స్ ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు ఈ జాతీయ సేవ పథకంలో నమోదు చేసుకొని తద్వారా యన్ఎస్ఎస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా వాలంటీర్లు క్రమశిక్షణ, న్యాయకత్వ లక్షణాలు పెంచుకొని సామాజిక సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల యన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఎం.రాంబాబు, డా.డి.సంధ్య మాట్లాడుతూ జాతీయ సేవ పథకం యొక్క చారిత్రక నేపథ్యం మరియు ప్రాధాన్యతను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రెటరీ డా.ఎం.సోమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్, అధ్యాపకులు ఎంఎంకే.రహీముద్దిన్, డా.భద్రు భూక్య, డా.జె.రాజీరు, ఎస్.రజిత, ఆర్.రుద్రాణి, డా.బి.గాయత్రి, బి.వీరన్న, బి.గ్లోరి, ఆర్.మాధవి, నిజాము, డా.భార్గవి, రాకేష్, లక్ష్మి, జి.అనిత, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శిగా శ్రీలత

*నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మహిళా పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వేల్పుల శ్రీలతను సోమవారం ఎన్నుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పర్వాతమ్మ, పట్టణ అధ్యక్షురాలు నూనె పద్మ సమక్షంలో మహిళా కమిటిని ఎన్నుకోగా 17వ వార్డుకు చెందిన శ్రీలతను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ పద్మాబాయిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఆడెపు రమ కార్యదర్శిగా తక్కళ్లపల్లి ఉమ పట్టణ ప్రధాన ప్రధాన కార్యదర్శిగా, జ్యోతిని కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఎదుగుదల ధ్యేయంగా ముందుకు పోతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంతో తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, ఎంఆర్వో రాజ్‌కుమార్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామనంద్, నెక్కొండ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఓబీసీ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, కుసుమ కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, షేక్ షబ్బీర్, ఎండి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థే

*దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*




సమాజంలో ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థేనని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం స్పార్క్ టెక్నో పాఠశాల డైరెక్టర్ పోతరాజు రవి, ప్రిన్సిపాల్ పోతరాజు అనితను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారన్నారు. ఈ అవార్డు ఆదివారం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మదుసూధన్ , వరంగల్ ఉర్సు గుట్ట వద్ద జెఎస్ఎం హైస్కూల్‌లో జిల్లా అధ్యక్షుడు నాగార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పోతరాజు రవి మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు బొటికె సుదర్శన్, ఆరెల్లి స్వామి, గన్నోజు సంగీత, ఎర్రల్ల రాధిక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జయముఖి కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



మండల ంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వన మహోత్స వాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ఓఎస్‌డీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం రక్షిస్తే పర్యావరణం మానవాళిని రక్షిస్తుందని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో జయముఖి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.వాసుదేవమూర్తి, డా.జి.అనిల్‌కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టీ.అశ్వినికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బ్లాక్ డే

*నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



29 కార్మిక చట్టాలను-4 లేబర్ కోడ్‌లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా జాతీయ కార్మిక సంఘాలు మరియు రాష్ట్ర కేంద్రం కమిటీ పిలుపు మేరకు సోమవారం బ్లాక్ డేను పాటిస్తూ నల్లబ్యాడ్జిలు పెట్టుకొని విధులకు కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు పోలిశెట్టి రంగయ్య, సెక్రెటరీ ఓరుగంటి కొమ్మాలు, శ్రీలత, ప్రభాకర్, పద్మ, రమేష్, బుచ్చన్న కేన్ గౌడ్, సంజీవ మైను దిన్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పంటలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి

*నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



గురిజాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి మెండు అశోక్ వివిధ పంటలను సందర్శించి వరి పైరులో తెగుళ్ల మరియు పురుగుల నివారణ గురించి వివరించారు.

## గ్రామాలలో అట్టహాసంగా బొడ్డెమ్మ ఆట

*నల్లబెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ జాతీయ పండుగ అయిన బతుకమ్మ పండుగలో భాగంగా మొదట ఏర్పాటు చేసుకునే బొడ్డెమ్మ పండుగ అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామాలలోని మహిళలు పుట్టమట్టితో బొడ్డెమ్మను ఐదు తంతెలుగా విగ్రహం రూపంలో తయారు చేసి దానిపై గౌరమ్మ కళశాన్ని ఏర్పాటు చేసుకొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే పాటలను కొనసాగిస్తూ కోలాటాలు, చేతిగంట కొలాటాలు నిర్వహించి మహిళలు భక్తి శ్రద్దలతో ఈ బొడ్డెమ్మ ఆటను నిర్వహించారు. ఈ బొడ్డెమ్మ ఆట 9 రోజులు కొనసాగుతుందని, 9వ రోజు రాత్రి బొడ్డెమ్మను సమీప చెరువులో నిమజ్జనం చేసి మరుసటి రోజు నుంచి బతుకమ్మ పండుగ పితృ అమావాస్య పేరుతో ప్రారంభం అవుతుందని మహిళలు పేర్కొన్నారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాలలో బొడ్డెమ్మ ఆటతో పండుగ వాతావరణం ప్రారంభమైంది.



# సింగరేణి ఆద్వర్యంలో స్వచ్ఛ పక్వాడా

భూపాలపల్లి, సెప్టెంబర్23, ప్రభాతవార్త




సింగరేణి ఆద్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని రామప్ప కాలనీలో సోమవారం స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జీఎం సయ్యద్ హబీభ్‌హుస్సేన్ ముఖ్య అతిధిగా హాజరై కాలనీలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛతా పక్షోత్సవాలు ముఖ్య భూమికను పోషిస్తున్నాయని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. మానవ మనుగడకు ప్రధాన కారణమైన వృక్ష జాతిని పెంపొందించటం మనందరి బాధ్యత అని అన్నారు. కేవలం మొక్కలు నాటడం కాకుండా వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా రామప్ప కాలనీలో 5 వేల మొక్కలను నాటడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, ఏజిఎం జోతి, అడిషినల్ సిఎంఓ డాక్టర్ పద్మజ, సివిల్ డిజిఎం రవికుమార్, అధికార ప్రతినిధి కావూరి మారుతి, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ పోషమల్లు, డివైపిఎం క్రాంతికుమార్, ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆద్వర్యంలో నిరసన

భూపాలపల్లి, సెప్టెంబర్23, ప్రభాతవార్త

లాభాల వాటా విషయంలో మరోసారి పునరాలోచన చేసి వాటాను పెంచాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆద్వర్యంలో సోమవారం భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బడితెల సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిఖర లాభాలు 44 వేల కోట్లు ఆర్జించగా అందులో 22 వేల కోట్లకు మాత్రమే 33 శాతం వాటాను చెల్లించాలని నిర్ణయించటం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. కార్మికులను మోసం చేయటం కోసం లాభాల వాటాను తగ్గించి ఇవ్వటం జరుగుతుందని కాంగ్రేస్ ప్రభుత్వం మరో మారు ఆలోచించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నాడి మల్లారెడ్డి, సిరిపెలి రవీందర్, చెక్క నారాయణ, తిరుపతిరెడ్డి, వెంకన్న, నరేష్, కిరణ్, వంశీ, లక్ష్మణ్, కుసుమ చంద్రమూర్తి, కేటికే ఓసీపీ 03లో కేంద్ర కమిటీ నాయకులు రత్నం అవినాష్, రాజిరెడ్డి, వేణు, రవికిరణ్, అనిల్, రాజమౌళి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## పోడు పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలి

భూపాలపల్లి, సెప్టెంబర్23, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలకు పంట రుణాలు అందజేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందినటువంటి రైతులు 5 వేల కుటుంబాలు 10 వేల ఎకరాల వరకు పొంది ఉన్నారని వారికి పంట రుణాలు ఇవ్వటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఒక వైపున రైతు భరోసా రాక మరో వైపు బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వనందున ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులు చేసేదిలేక ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించటం వలన ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణరావు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూదుల శంకర్, మేకల రాజు, కుమ్మరి గణేష్, అసోదుల కుమార్, కొవ్వూరి కిష్టయ్య, ఒలపు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారంతో పాటు పునరావాసం కల్పించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్23, ప్రభాతవార్త



తమకు చెందిన భూములను ఎటువంటి సమాచారం లేకుండా లాక్కుని ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించినందున పేదలమైన మాకు నష్టపరిహారంతో పాటు పునరావాసం కల్పించాలని నిర్వాసితులు కలెక్టర్‌కు విన్నవించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సర్వేనెంబర్ 141లో భూములు కోల్పోయిన పలువురు నిర్వాసితులు కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతి పత్రంను అందజేశారు. ఈ విషయంలో స్పందించిన కలెక్టర్ అట్టి భూములపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాసితులు మాట్లాడుతూ భూపాలపల్లి మండలం కొంపల్లి శివారులోని సర్వేనెంబర్ 141/1 నుండి 141/79 వరకు గల భూములలో గత 40 సంవత్సరాల నుండి 123 మంది సుమారు 30 ఎకరాల స్థలంలో లావణి పట్టా, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పైసల పట్టిలో నాజీం జమాబందీలో రికార్డు అయి ఉన్నాయన్నారు. అట్టి భూములలో 40 ఏళ్ల నుండి ఖాస్తులో ఉండి పంటలు వేయటం జరిగిందని, 30 ఎకరాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన వారు అధికంగా ఉన్నామని తెలిపారు. అట్టి భూములలో గత 30 ఏళ్ల క్రితం మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ మోఖా పరిశీలన చేసి పంటల వివరాలను సేకరించారని, ఆ సమయంలో తాము పంటలు వేసుకొని సాగుచేసుకున్నట్లు గుర్తించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఏర్పాటు చేసిన అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందని, ఇందుకు అవసరమైన ప్రభుత్వ భూమిని సేకరించాలని రెవిన్యూ శాఖను ఆదేశించగా అప్పటి అధికారులు సర్వేనెంబర్ 141లో గల భూమి అనువైనదిగా గుర్తించారని వెల్లడింఆచరు. 2010లో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన అధికారులు సర్వేనెంబర్ 141లోని స్థలంను నిర్మాణ పనులు చేపట్టిన సంబందిత శాఖకు అప్పగించారు. నిర్మాణ పనులను నిలుపుదల చేయకపోగా భవన నిర్మాణ పనులను వేగవంతం చేయటంతో భూములు కోల్పోయిన వారంతా స్థానిక ఎంఎల్ఎ, ఇతర ప్రజాప్రతినిధులను కలసి వినతులను అందజేశారు. ఎట్టకేలకు తమకు న్యాయం జరగనందున ఈ క్రమంలో కాస్తు, కబ్జాలో ఉన్న పేద మద్య తరగతి వారు ఆందోళన చెంది అప్పటి రెవిన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్, వరంగల్ కోర్టును ఆశ్రయించామని, అయినప్పటికి నిర్మాణ పనులను కొనసాగిస్తుండగా ఎట్టకేలకు హైకోర్టును ఆశ్రయించామని వాపోయారు. కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని కోరామని, మాకు నష్టపరిహారంతో పాటు మరో చోట భూములను కేటాయించాలని కోరారు.



## కలెక్టర్‌ను సన్మానించిన జిల్లా యువజన క్రీడల అధికారి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారిగా సోమవారం రేగొండ మండలానికి చెందిన లావుడ్య జైపాల్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ రమేష్, సాంభమూర్తి, ప్రసాద్, ఇతర ఫిజికల్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**-పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



విశ్వకర్మ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి తెలిపారు. 2023నుండి 2028వరకు ఈపథకానికి దరఖాస్తు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈపథకాన్ని ప్రారంభించినట్లు జిఎం తెలిపారు. ఆసక్తి ఉన్న చేతి వృత్తులపై ఆధారపడిన కుటుంబాల వ్యక్తులు కామన్ సర్వీస్ కేంద్రాల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎంచుకున్న పథకానికి శిక్షణ ఇప్పిస్తామని, తదుపరి 15వేల రూపాయల విలువ గల టూల్‌కిట్లు అందజేస్తామని తెలిపారు. సిఎం విశ్వకర్మ యోజన పథకంలో 18రకాల వ్యాపారాలకు రుణ సదుపాయం పొందే వీలున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా కమ్మరి, వడ్రంగి, స్వర్ణకార, శిల్పి, కుండలు, దుస్తులు, చీపుర్ల తయారు. బార్బర్, చెప్పులు కుట్టేవారు, బొమ్మ తయారీ, చేపల వల, దండలు చేసేవారు, తాపీ పనిలాంటి వృత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తారన్నారు. లబ్దిదారులను ఎంపిక చేసి వృత్తి నైపుణ్య శిక్షణనిస్తారని అన్నారు. ఆధునాతన వృత్తి పరికరాల కొనుగోలు కోసం రూ.15వేల ఆర్థిక సహాయంతో పాటు మరో రూ.లక్ష వరకు రుణం మంజూరు చేస్తామని జిఎం సిద్ధార్థ రెడ్డి తెలిపారు.

## సిఐటియు ఆద్వర్యంలో డిమాండ్స్ డే

భూపాలపల్లి, సెప్టెంబర్23, ప్రభాతవార్త

సీఐటియు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆద్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో డిమాండ్స్ డే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా జాయింట్ సెక్రటరీ ఆకుదారి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రవేటీకరణ నిలుపుదల చేయాలని కోరారు. సింగరేణికి నేరుగా బొగ్గు బ్లాకులను కేటాయించాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరారు. సుప్రీంకోర్డు ఆదేశాల మేరకు కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కొత్త పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, శంకర్, అబ్బాస్, నవీన్, జ్ఞానేశ్వరి, గోమాత, రజిత పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కాలేజిని సందర్శించిన

-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్, సెప్టెంబర్23,(ప్రభాతవార్త):



జిల్లాకేంద్రంలోని స్థానిక బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సోమవారం సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కాలేజి భవనం శిధిలావస్థలో ఉన్నందున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయుటకు కృషిచేస్తానని అన్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్, పూర్వ విద్యార్థులు, అద్యాపకులతో చర్చించినట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మైస శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, నాయకులు వెంకన్న, మంగళంపల్లి కన్న, గంగాధర్, రఘు, శంకర్, గోపి, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## గ్రీవెన్స్ ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా అధనపు ఎస్పి లెనిన్‌వత్సవ్‌టోప్పో



మహబూబాబాద్, సెప్టెంబర్23,(ప్రభాతవార్త):

గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధనపు ఎస్పి లెనిన్‌వత్సవ్‌టోప్పో సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరకాస్తులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజావాణిలో రెవెన్యూ 32, వ్యవసాయ శాఖ 9, మున్సిపాలిటి 11, గ్రామీణాభివృద్ధి 4 లతో పాటుగా వివిధ శాఖలకు సంబందించి మొత్తం 133ధరఖాస్తులు రాగా పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, అడిషనల్ డిఆర్‌డిఏ జయశ్రీ, సూపరింటెండెంట్ మదన్ మోహన్, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి మృతికి సంతాపం

మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్23,(ప్రభాతవార్త):

మండలంలోని బ్రహ్మణపల్లి పాఠశాలలో ఎస్.జి.టి ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న బొడ్డుపల్లి శంకర్ అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ భద్రు అన్నారు. సోమవారం పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శంకర్ చాలా క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడని అనునిత్యం పాఠశాల్లో విద్యార్థులతో మమేకమై విద్యాబోధన చేసేవారన్నారు. ఇలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయుడు మరణించడం విద్యార్థులకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పి.మౌనిక, సూర్యప్రకాష్, పవన్‌రాజ్, కృష్ణమూర్తి, ఉపేందర్, శంకర్, శివ విద్యార్థులు పాల్గొన్నారు.



## నలంద కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ అవగాహన సదస్సు

మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్23,(ప్రభాతవార్త):



పట్టణంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ, సేవాభావం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ రెండు రకాలుగా నిర్వహిస్తారని ఒకటి కళాశాల స్థాయి, రెండవది స్పెషల్ క్యాంపులుగా నిర్వహిస్తారన్నారు. విద్యార్థులు తమ పర్సనాలిటి డెవలప్‌మెంట్ పెంపొందించుకోవడానికి, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి ఎన్‌ఎస్‌ఎస్ ఒక చక్కని వేధిక అన్నారు. అదేవిధంగా కళాశాలలో రక్తదాన శిభిరాలను నిర్వహించి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు రక్తదానం చేయాలని అన్నారు. ఈ సదస్సులో కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, ప్రిన్సిపల్స్ కృష్ణప్రసాద్, శ్రీపాల్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ప్రసాద్, ముత్తయ్య, ఎస్.ప్రసాద్, ఉప్పలయ్య, అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

-ట్రస్ట్ వ్యవస్థాపకులు నారాయణసింగ్

మహబూబాబాద్,సెప్టెంబర్23,(ప్రభాతవార్త):



లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఆలన రోగులకు భోజన ప్లేట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు నారాయణసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బలోపేతానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఆలన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ అనిత, డాక్టర్ నాగరాజు, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు, సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు, కమ్మగాని కృష్ణమూర్తి, చుక్క శ్రీనివాస్, సూర్యకిరణ్, రాములు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్23,(ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని ఆకుల లక్ష్మయ్య నగర్ కాలనీలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమలు అభివృద్ధి చెందకుండా తిమోపాస్ చల్లించడం జరిగిందన్నారు. 42మందిని పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని డిప్యూటి వార్డెన్‌కు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దీపిక, ఏఎన్‌ఎం అరుణ, ల్యాబ్ టెక్నిషియన్ రాజేందర్, ఆశవర్కర్ నాగలక్ష్మి, రవీందర్, బాల్య, వీరులాల్, స్వర్ణ, ఇంచార్జ్ ప్రిన్సిపల్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## మీ సేవ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

కురవి,సెప్టెంబర్23,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా మీసేవ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మీసేవ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా దేశబోయిన అనిల్‌కుమార్, కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా పెనుగొండ నాగేందర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ జిల్లా చరిత్రలో తొలిసారిగా 100కు పైగా మీసేవ సెంటర్ల సభ్యులందరు కలసికట్టుగా భవిష్యత్తులో తమ సమస్యలపై ప్రజలకు అందించాల్సిన సేవలపై యూనియన్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం అన్నారు. భవిష్యత్తులో కలసికట్టుగా ఒకరికొకరు సహకరించుకుంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను యూనియన్ ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ అందరికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీసేవ జిల్లా గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసచారి, పిన్ని రాము తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టను పూడ్చారు.. కుంటను మరిచారు

కురవి,సెప్టెంబర్23,(ప్రభాతవార్త):



ఇటీవల కురిసిన అకాల వర్షానికి కురవి పెద్దచెరువు వెళ్లే దారి, ముత్యాలమ్మ కుంట కట్ట దెబ్బతిన్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఇటీవల జరిగిన గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పెద్దచెరువుకు వెళ్లే దారి మరమత్తు చేసి ముత్యాలమ్మ కుంట కట్ట పనులు చేయడం మరిచారు. అదేవిధంగా ముత్యాలమ్మకు బోనాలు సమర్పించడానికి గ్రామప్రజలు అమ్మవారి గుడి దగ్గరకి ఆటోలు, బండ్లపై వచ్చేవారని కాని ఇప్పుడున్న రోడ్డు దుస్థితిని చూసి కూలిపోతుందనే భయంతో కాలినడకన వర్షంలో తడుస్తూ అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి వెంటనే మరమత్తు పనులు జరిపించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కురవి,సెప్టెంబర్23,(ప్రభాతవార్త):




కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీసం 26వేల వేతనాన్ని అందించాలని సిఐటియు జిల్లా నాయకులు పొతిగంటి మల్లయ్య అన్నారు. లేబర్‌కోడ్‌లను అమోదించిన సెప్టెంబర్ 23న బ్లాక్ డే గా నిర్వహిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సరోజ, జ్యోతి, సుజిత, హేమలత, కమలమ్మ, శైలజ, ఉపేందర్, వెంకన్న, రాధిక, రాజు, ఆశా వర్కర్లు, హామాలి కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ శాంతి నాథ్ మహారాజ్ జయంతి వేడుకలు

తొర్రూరు, సెప్టెంబర్ 23,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో పీర్ శాంతినాథ్ జి మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మార్వాడీల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో భజన్ సంధ్యా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్వాడీల కుల పెద్ద కేవ్ సింగ్ మాట్లాడుతూ మార్వాడీల ఆరాధ్య గురువైన పీర్ శాంతి నాథ్ మహారాజ్ జయంతి సందర్భంగా భజన్ సంధ్యా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ శాంతి నాథ్ మహారాజ్ గురువు భక్తి మార్గంలో నడవాలని మహారాజ్ చూపిన శాంతి మార్గాన్ని మార్వాడీలందరూ అనుసరించాలని పేర్కొంటూ రాబోయే రోజుల్లో మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని మరింత ఘనంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్ సింగ్, నర్పత్ సింగ్, ఓమ్ సింగ్, కిషోర్ సింగ్ రాజ్‌పుత్ పరివార్ తదితరులు పాల్గొన్నారు.

## సాధనకమిటీ సభ్యులపై కేసులు కొట్టివేత

ఇనుగుర్తి, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త)

ఇనుగుర్తి మండల సాధనకోసం చేసిన ఉద్యమంలో చేరుకుగా పాల్గొని నాడు ఎమ్మెల్యేను అడ్డగించిన కేసులో దాదాపు 8 సంవత్సరాల తరువాత జిల్లా కోర్టులో కేసును కొట్టివేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మండల సాధన కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల సాధనకోసం ఎన్నోరాస్తారోకోలు, ధర్నాలు, ఉద్యమాలు చేపట్టామని మండల సాధన కమిటీ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య తెలిపారు. సాదనకోసం తనతోపాటు కొట్టం మహేందర్‌రెడ్డి, గుజ్జునూరి బాబురావు, తమ్మడపల్లి యాదగిరి, బానోతు సూర్య కుమార్ నాయక్ 2016లో నాటి ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌ను అడ్డుకున్నందుకుగాను వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసుల పాలైనా మండలాన్ని సాదించామని, కోర్టులో మాపై కేసులు కొట్టివేడయంతో న్యాయంస్థానంపై గౌరవం పెరిగిందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలకు పరిష్కారం చూపాలని మంత్రికి వినతి

గార్ల, సెప్టెంబర్23 (ప్రభాతవార్త):



గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుప త్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించడమే కాక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. సోమవారం ఇల్లందులో నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి గార్లమండల సిహెచ్‌సి వైద్యుల కొరతతో మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించి సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. గార్ల సిహెచ్‌సిలో ప్రభుత్వం నుండి ప్రత్యేక చొరవ చూపి రెగ్యూలర్ బేసిస్‌లో సరియైన క్యాడర్ వైద్యబృందాన్ని ఏర్పాటు చేస్తే అన్ని విభాగాల వైద్యులు రెగ్యులర్‌గా అందుబాటులోకి వస్తారని తద్వారా వైద్యుల కొరతను పూర్తిగా నివారించి గ్రామీణ, ఏజన్సి ప్రజలకు 24గంటలు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందని ఈసందర్భంగా మంత్రికి వివరించారు. గార్ల, బయ్యారం, ముల్కనూరు, గంధంపల్లి, కొత్తపేట చుట్టు ప్రక్కల ప్రజలకు స్థానికంగానే పోస్ట్‌మార్టం నిర్వహణకు చొరవతీసుకోవాలని కోరారు. అత్యవసర స్థాయి రోగులకు పూర్తిస్థాయి ఐసియు అందుబాటులోకి తేవాలని, అంతేకాకుండా ఆక్సిజన్ ప్లాంట్‌ను వినియోగంలోకి తెచ్చి అత్యవసర రోగులకు ఉపయోగకరంగా ఉండేలా కృషి చేయాలని కోరారు. అందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవడానికి, సరియైన వసతులు కల్పనకు కృషి చేస్తామని తెలిపినట్లు వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

## రుణాలుమాఫీ చేసి కొత్తరుణాలు మంజూరు చేయాలి

గార్ల, సెప్టెంబర్23 (ప్రభాతవార్త):



గత తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 2018లో రుణాలుమాఫీ చేస్తామని రైతుల పేర్లు ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు రుణాలు మాఫీ చేయకపోవడం విచారకరమని కొత్తప్రభుత్వమైన రుణాలు మాఫీ చేసి కొత్తరుణాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్) జిల్లా కార్యదర్శి జి.నక్రు డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వ్యవసాయ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తీసుకున్న రుణాలు మాఫికాక కొత్త రుణాలు మంజూరు కాక పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసేస్థోమత లేక మానసిక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. రుణాలమాఫికి అర్హులై ఉండి కూడ కిష్టాపురం గ్రామంలోని కొంతమంది రైతులు ఇప్పటికి రుణాలు మాఫికాక ఆందోళన చెందుతున్నారని, గతంలో పహానీ ఆధారంగా రుణాలు మంజూరు చేసేవారని, ప్రస్తుతం మ్యానువల్ పహానీ ఉండి రుణాలు పొందిన రైతులకు పాసుబుక్ పట్టా ఉంటేనే రుణాలు ఇస్తామని తిరకాసు పెట్టడం విచారకరమని, ఎప్పటిలాగానే వారికి రుణాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు రాజు, వి.నక్రు, భావ్‌సింగ్, పూల్‌సింగ్, బాబులాల్, తదితరులున్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

గార్ల, సెప్టెంబర్23 (ప్రభాతవార్త):



ప్రస్తుతం సమాజంలో ఆన్‌లైన్ హైటెక్ మోసాలు, స్మార్ట్‌ఫోన్, యాప్‌ల ద్వారా కొత్తకొత్త ఆలోచనలతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ అన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు గార్ల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో మూఢనమ్మకాలు, సైబర్‌నేరాలు, బాలికలు, మహిళల రక్షణ పలు అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేస్తు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వివిధ రకరకాల యాప్‌ల ద్వారా కొత్తరకపు సైబర్‌నేరాలకు పాల్పడుతున్నారని, అపరిచితుల పట్ల, అపరిచిత ఫోన్‌నంబర్ల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. పిరికితనాన్ని ఆసరాగా తీసుకొని గ్రామాల్లో అజ్ఞానంతో మంత్రాలు, బాణామతి, చేతబడులు మూఢనమ్మ కాలతో మోసపోతుంటారని తమ తల్లిదండ్రులకు, బంధువులకు నమ్మరాదని అవగాహన కల్పించాలని సూచించారు. బాలికలు అపరిచితుల పట్ల సెల్‌ఫోన్ మెసేజ్‌లు, లింకు మెసేజ్‌ల పట్ల చాకచక్యంగా వ్యవహరించి వాటి భారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్నామని, అపరిచితుల చేతిలో మోసపోబోతున్నామని పసిగట్టితే వెంటనే పోలీస్‌షీటీం, పోలీస్‌లకు సమాచారం అందించి రక్షణపొందాలని సూచించారు. యువత గుట్కా, గంజాయి వంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా దూరంగా ఉండాలని ఆయన సూచించారు. బాల్యవివాహాలు చేసుకోరాదని వాటి వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాగృత పోలీస్ కళాజాత బృందం పాటలతో అవగాహన విద్యార్థులను అలరించింది. ఈకార్యక్రమంలో ఎస్సై జీనత్‌కుమార్, షీటీం, కళాజాత బృందం, యాంటి హ్యూమాన్ ట్రాఫికింగ్ టీం, బరోసాటీం, పోలీస్‌సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్‌గా అనీల్ కుమార్

నెల్లికుదురు, సెప్టెంబర్ 23,(ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకులుగా, కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న మర్సకట్ల అనీల్ కుమార్‌ను ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్‌గా నియామకం చేసినట్లుగా కెయూ ప్రో. ఈసం నారాయణ సంబందిత నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... నేటి వరకు ఉత్సాహంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను చేపడుతూ జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎన్నో అవార్డులను పొందటంతోపాటు శిక్షణపొందిన సీనియర్ ఎన్ఎస్ఎస్ అధికారి కావడంతో జిల్లా కన్వీనర్‌గా అదనపు బాధ్యతలను ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం అనీల్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా కన్వీనర్‌గా తనకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో తమపై మరింత భారం పెరిగిందన్నారు, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సోమవారం స్వీకరించామన్నారు. ఎన్ఎస్ఎస్ బలోపేతానికి, వాలంటీర్ల నమోదుకు కృషి చేస్తామన్నారు. తన ఎంపికకు సహకరించిన కెయూ కోఆర్డినేటర్ ప్రో. ఈసం నారాయణ ,ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డికి, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## డిఎంజేయూ ప్రధాన కార్యదర్శిగా 'బొడ్డు'

### మండలవాసికి రాష్ట్రకమిటీలో చోటు

నెల్లికుదురు, సెప్టెంబర్ 23,(ప్రభాతవార్త)



డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ (డిఎంజేయూ) రాష్ట్రకమిటీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని నైనాల గ్రామానికి చెందిన, మహబూబాద్ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో సేవలందించి, మానుకోట న్యూస్ టైం డిజిటల్ చానల్ నిర్వాహకుడుగా జర్నలిస్టుగా విశిష్ట సేవలందినస్తున్న బొడ్డు అశోక్‌కు అవకాశం కల్పించినట్లు పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా నెల్లికుదురులో అశోక్ మాట్లాడుతూ... రాష్ట్రంలో డిజిటల్ విప్లవం ముందుకు తీసుకపొయ్యేందుకు, డిజిటల్ జర్నలిస్టుల సంక్షేమానికి, న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కీలక బాధ్యతలు అప్పచెప్పిన డిఎంజేయూ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు ముత్తేశ్, రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జాతీయ నాయకులు చంద శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో బొడ్డెమ్మ పండుగ సందడి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త)

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బొడ్డెమ్మ పండుగ సందడి మొదలైంది. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ...వినాయక చవిత తరువాత వచ్చే బాధ్రపద బహుళ పంచమి నుండి అశ్వయిజ శుద్ధ పాడ్యమికి ముందు వచ్చే అమవాస్య వరకు బొడ్డెమ్మ పండుగ జరుపుకుంటామన్నారు. పుట్టమన్ను తెచ్చి ఒక్క చిన్న పీటపై గద్దెగా అలంకరించి 9రోజులు రోజుకు ఓ తీరు నైవేద్యం సమర్పించి పూజిస్తారని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండు స్వాతి, బొమ్మెర పుష్పలత, బొమ్మెర రజిని, తుమ్మడపల్లి శ్రీదేవి, పోలోజు కవిత, సరిత, బైరు వింద్య, సుప్రజ, భవాని, బైరు కవిత, విజయ, కాంక్ష, భాగ్యమ్మ, రాణి, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.



## దుకాణాల వద్ద పరిశుభ్రత పాటించాలి

**ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలువ్యాపారులకు అధికారుల ఆదేశాలు**

*గూడూరు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

మండలకేంద్రంలో వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులు తమ దుకాణాల వద్ద పరిశుభ్రతను పాటించాలని ఎంపిడిఓ వీరస్వామి, తహసిల్దార్ శ్వేతలు కోరారు. పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులతో సోమవారం గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పలు సూచనలు చేసారు. ప్రతి దుకాణ యజమాని తమ దుకాణం వద్ద డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ కొరకు రెండు డస్ట్‌బిన్లు విధిగా ఏర్పాటు చేసి చెత్తాచెదారం రోడ్లపై పడవేయకుండా డస్ట్‌బిన్లలో మాత్రమే వేయాలని కోరారు. అదే విధంగా దుకాణాల్లో విక్రయించిన సామగ్రి కొరకు పూర్తి ప్లాస్టిక్ సంచులను వాడవద్దని ఆదేశించారు. వినియోగదారులకు సరుకులు ప్యాకేచేసి ఇచ్చేందుకు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను మాత్రమే వినియోగించాలని, దీనికి భిన్నంగా



వ్యవహరించే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పారిశుద్య నిర్వహణలో గ్రామపంచాయతీతో సహకరించాలని కోరారు. అయితే ఈ సమావేశానికి పట్టణంలోని వ్యాపారులందరు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడంతో నోటీసుల ద్వారా వారికి ఈ అంశాలను తెలియజేయాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో ఎంపిఓ సత్యనారాయణ, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.




## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయ పేరు మార్చొద్దు

*గూడూరు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

పొట్టిశ్రీరాములు యూనివర్సిటీ పేరును మార్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆర్యవైశ్య సంఘం మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆ సంఘం ప్రతినిధులు సోమవారం స్థానిక తహసిల్దార్ శ్వేతకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు కొండూరు ఉమామహేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైశ్య మహాసభ నుండి వచ్చిన ఆదేశాల మేరకు తాము ఈ వనితిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ విషయంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు గౌరిశంకర్, దొడ్డ శ్రీనివాస్, ఆనంద్, కోటేశ్వర్, సురేష్, యుగంధర్, వెంకటేశ్వర్లు, సాయి పాల్గొన్నారు.



# వరి సాగు రైతులు జాగ్రత్తలు పాటించాలి

*గూడూరు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

ప్రస్తుతం గాలిలో అధిక తేమ ఉంటున్నందువల్ల వరి సాగు చేసే రైతులు జాగ్రత్తలు పాటించాలని గూడూరు మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. మండలంలో పలుచోట్ల ఆయన సోమవారం వరి పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేసారు. గాలిలో అధికతేమ వల్ల వరికి బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు సోకే అవకాశంతో పాటు సుడిదోమ కూడా ఆశించవచ్చని తెలిపారు. సుడిదోమను గమనిస్తే పొలంలోని నీటిని తీసివేసి, ఆ పురుగు నివారణకు వర్షాలు తగ్గిన తర్వాత వరి మొదళ్లలో పడే విధంగా ఎసిఫేట్ పిచికారి చేయాలని, దీని ఉధృతి ఎక్కువగా ఉంటే డైనోటెఫ్యూరాన్ లేదా పైమెట్రోజీన్ లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. బ్యాక్టీరియా, ఎండు తెగులు సోకితే ప్లాంటోమైసిన్‌ను నీటితో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. అగ్గితెగులు గుర్తిస్తే ట్రైసైక్లోజోల్ లేదా ఐసోప్రోథయోలేన్‌ను నీటితో కలిపి 10 నుండి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర



ఉష్ణోగ్రతలకు వరిలో కాండం తొలిచే పురుగు ఆశించడానికి అవకాశం ఉందని, దానిని గమనిస్తే కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ నీటితో కలిపి పిచికారి చేయాలని రైతులకు ఎఓ సూచించారు. ఈ సందర్భంలో ఎఇఓ వినయ్ పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ అంత్యక్రియలకు సాయం

*గూడూరు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

గుండె సంబంధ వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ సోమ వారం తెల్లవారుజామున మృతి చెందిన మండలంలోని చిన్నఎల్లాపురం ఉమ్మడి గ్రామ పంచాయతి మాజీ ఉపసర్పంచ్ ఎనబాల లింగయ్య కుటుంబ



సభ్యులను వెంగంపేట వాసులు పలువురు పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తమ వంతు సాయంగా రూ.40వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో రాయిడి రవీందర్‌రెడ్డి, కుందూరు శోభన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తొటిరెడ్డి రమేష్‌రెడ్డి, బాలునాయక్, కట్ల విష్ణు, బి దుర్గయ్య, బొడ్డు సూర్యనారాయణ, గుగులోతు రమేష్, భాస్కర్, దేవేందర్, రాఘవరెడ్డి, రాజాలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పోషణలోప నివారణకు కృషి చేయాలి

*గూడూరు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

పోషణలోపంతో ఉన్న పిల్లలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించే దిశగా వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని ఎంపిడిఓ వీరస్వామి కోరారు. మండలంలోని భూపతిపేట రైతు వేదిక భవనంలో సోమవారం నిర్వహించిన పోషకలోప నివారణ (ఎస్ఎస్ఎఫ్‌పి)అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ఎఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు గృహ సందర్శన చేసిన సమయంలో పోషకాహార విద్యకు సంబంధించి ఆయా కుటుంబాల వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారిని సాధారణస్థితికి తీసుకురావడానికి రెండు శాఖలకు చెందిన వారు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో విహెచ్ఎస్ఎన్‌డి నిర్వహించాలని, ఆ సమయంలో ఆశ, ఎఎన్ఎం, పంచాయతి కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు విధిగా



సెంటర్‌లో అందుబాటులో ఉండాలని కోరారు. పోషకాహారలోపం గల పిల్లలను గుర్తించిన తర్వాత వైద్యులు వారికి తగిన రీతిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిఓ సత్యనారాయణ, ఐసిడిఎస్ అధికారులు, వైద్యాధికారులు, మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పోషణ్ అభియాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభం

*గూడూరు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

బతుకమ్మ వేడుకలకు ముందు తొమ్మిది రోజుల పాటు సనాతన సాంప్రదాయంగా వస్తున్న బొడ్డెమ్మ తల్లి వేడుకలను సోమవారం గూడూరులో ప్రారంభించారు. స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంతో పాటు కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో ఈ వేడుకలు ప్రారంభం కాగా ఆయా ప్రాంతాలకు చెందిన మహిళలు ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జగన్మాత భవానిని బొడ్డెమ్మ పేరుతో కొలిచే ఈ వేడుకలో భాగంగా చిన్నపిల్లలు మొదలుకొని పెద్దల వరకు మహిళలు పుట్టమట్టిని తెచ్చి ఐదు మెట్ల వరసతో గద్దెను తయారు చేసి దానిపై తీరొక్కపూలతో తీర్చిదిద్దిన బొడ్డెమ్మను ప్రతిష్ఠించి పూజించారు. ఆటపాటలతో సంబురాలు చేసారు. ఈనెల 30 వరకు ఈ వేడుకలు కొనసాగనున్నాయి.



## కార్మికవ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కేసముద్రంలో సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్‌ల ప్రతులను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అంతకుముందు ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్‌కోడ్స్‌ను తెచ్చి కార్మికవర్గ హక్కులను విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మికవర్గం 23ను బ్లాక్‌డేగా పాటించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా కేసముద్రంలో కూడా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో శ్రావణ్, యాకయ్య, ఏసు, వెంకన్న, తిరుపతయ్య, పవన్, సంజీవ, లలిత, కవిత, యాకమ్మ, సందీప్, శ్రీను, నరేష్, సురేష్ పాల్గొన్నారు.




## ఆశ్రమపాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ

*గంగారం, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

మండలంలోని మడగూడ గ్రామంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలను గంగారం ఎంపిడిఓ అప్పారావు సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా హాస్టల్ ప్రాంగణంలోని నీటి సంపును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం గురించి వారి వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. వసతిగృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ సంతోష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, ఎపిఓ హరికృష్ణ పాల్గొన్నారు.



## కాట్రపల్లిలో మెగా వైద్యశిబిరం

*కేసముద్రం, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త*

మండలంలోని కాట్రపెల్లి గ్రామంలో సోమవారం కేసముద్రం పిహెచ్‌సి వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా ఈ గ్రామంలో పలువురు జ్వరాల బారిన పడి బాధపడుతుండడంతో ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి విచ్చేసిన గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. ఈ శిబిరంలో పిహెచ్‌సి వైద్యాధికారులతో పాటు ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలి..

### ప్రజావాణీ దరఖాస్తుల పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ మెంట్ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జావాబుదారిగా ఉండాలన్నారు. ప్రజావాణి, హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన 49దరఖాస్తులపై ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రత్యేకాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మన పరిధిల పరిష్కరించడానికి అవకాశం ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి కాలయాపన చేయొద్దని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి ధరణి సమస్యలు, రుణమాఫీ సమస్యలతో పాటు ఇతర సమస్యలతో పాటు ఇతర సమస్యలపై 70దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

**ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులు కొన్ని..**

కాటారం మండలానికి చెందిన రామిళ్ల రాజబాబు అనే యువకుడు బ్రాందీ షాపులలో కొన్ని రకాల బీర్లు, బ్రాందీ క్వార్టర్లు లభించకుండా బెల్టు షాపులకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేయగా రెండు రోజులలో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని ఎక్సైజ్ సూపరింటెంట్‌ను ఆదేశించారు. మహాముత్తారం మండలం స్థంభంపల్లి గ్రామానికి చెందిన జాడి రాజయ్య అనే దివ్యాంగుడు రెండు కాళ్ల పోలీయో వ్యాధి వల్ల పనిచేయడం లేదని తనకు చార్జింగ్ త్రి చక్ర వాహనం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా సంక్షేమాధికారికి ఎండార్స్ మెంట్ చేశారు. భూపాలపల్లి శాంతినగర్‌కు చెందిన కొంతమంది ప్రజలు సింగరేణి ఉపరితల గని నుండి బొగ్గు తీసేందుకు జరుగుతున్న పేలుళ్ల వల్ల తమ ఇండ్లు పాడవుతున్నాయని, పగుళ్లు వస్తున్నాయని, పేలుళ్ల వల్ల భయాందోళనలు చెందుతున్నామని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం సింగరేణి అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన ప్రజలు తమ ఓటు హక్కు మున్సిపాలిటీల్లో ఉండటంతో రెండు వందలకు పైగా బోగస్ ఓట్లు గుర్తించడం జరిగిందని, వాటిని తొలగించాలని దరఖాస్తు చేయగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెంటనే బోగస్ ఓట్లను తొలగించి నివేదిక అందించాలని ఆర్డీఓను ఆదేశించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పుల్లూరు రామయ్యపల్లి వాసులు కొంతమంది గుడిసెల్లో నివసిస్తూ జీవనం సాగిస్తున్నామని తమకు మిషన్ భగీరథ మంచినీరు అందించాలని, మౌళిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావానీలో వివిధ సమస్యలతో ప్రజలనుంచి వచ్చిన ఆర్జీలను పరిష్కరించేందుకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణీలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్నతోకలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజలనుంచి 130దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు అందించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణీ దరఖాస్తుల్లో జనగామ పట్టణంలో మురుగు కాలువ నిర్మాణం పనులు, అసంపూర్తి రోడ్డు పట్ల దరఖాస్తు సమర్పించగా, అధికసంఖ్యలో భూసంబంధిత వాటిపై సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తులు అందించారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తిచేయాలని, ఎస్‌ఎస్‌ఆర్‌లోని ఫార్మ్ 6,7,8త్వరితగతిన పరిష్కరించాలని, సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణి ఆర్జీలను పరిష్కారంలో వేగంపెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజావాణీలో జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ ఎల్.శ్రీనివాస్, డీఈవో కె.రాము, డీఏఓ రామారావునాయక్, డీపీవో స్వరూప,ఇన్‌చార్జి కలెక్టరేట్ ఏవో మన్సూరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గొల్లాల గుడిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**వెంకటాపూర్, ప్రభాతవార్త :**

ఇటీవల పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ఉప ఆలయమైన గొల్లాల గుడిని గుప్త నిధుల కోసం దుండగులు ధ్వంసం చేశారు. సమాచారం తెలుసుకున్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సోమవారం దేవాలయాన్ని, ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడిని పరిశీలించారు. ఆలయంలోకి దుండగులు ఎలా ప్రవేశించారు ? లింగాన్ని ఎలా ధ్వంసం చేశారనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాకతీయులు ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంచేందుకు ఏర్పాటు చేసిన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన తెలిపారు. రామప్ప దేవాలయం ఈస్ట్ రోడ్ అభివృద్ధి పనులలో వేగం పెంచి, ఏరియా మ్యాపింగ్ సర్వే చేసి, బౌండ్రి పిల్లర్స్ ఫిక్స్ చేయాలని, కెనాల్ కు సంబంధించిన ఏరియా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒకటైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పై కప్పు, బెబ్బతిన్న శిఖరం, పైకప్పులో వికసించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వంసం అయినా శిల్పం ను పరిశీలించారు. దేవాలయం పూర్తి వివరాలు పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయాల్లో ధ్వంసమైన శిల్పం, పువ్వు అన్ని డాక్యుమెంట్ చేయాలని, రాత్రి కాపలదారుని ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒకటైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పైకప్పు, దెబ్బతిన్న శిఖరం, పై కప్పులో వికసించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వంసం అయినా శిల్పంను పరిశీలించారు. దేవాలయం పూర్తి వివరాలు పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయంలో ధ్వంసం శిల్పం, పువ్వు అన్ని డాక్యుమెంట్ చేయాలని, రాత్రి కాపలదారుని ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ అధికారి మల్లేశం, ఇరిగేషన్ డీఈ రవీందర్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ రాజు, ఆర్.ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శి రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో పోలీస్ నిఘా నేత్రం..

### డాగ్ స్క్వాడ్ బృందాలతో వాహన తనిఖీలు...

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త**

ఏజెన్సీలో పోలీస్ లు నిఘా పెంచారు. మావోయిస్టులు వారోత్సవాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో వెంకటాపురం పోలీసులు అప్రమత్తమయ్యారు. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు మావోయిస్టు పార్టీ వారోత్సవాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు సరిహద్దు ప్రాంతాల్లో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా మండలంలోని ముత్తారం క్రాస్ రోడ్డు వద్ద ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాలతో పోలీసు బలగాలతో వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు విస్తృతంగా వాహన తనిఖీ చేపట్టారు. వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్,ఇన్సూరెన్స్ కాగితాలను



పరిశీలించారు.అనుమానిత వివరాలను సేకరించారు. ప్రత్యేక పోలీస్ బలగాలతో అడవులను జల్లెడ పడుతున్నారు.గోదావరి పరివాహక ప్రాంతాలలో నిఘాను తీవ్రతరం చేశారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఈ తనఖిలలో ఎస్సై రవికుమార్,సివిల్,అలుబాక సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## నేడు డయల్ యువర్ డీఎం

నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



నర్సంపేట డిపో పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కొరకు సలహాలు, సూచనలు చేయుటకు సోమవారం సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు సమయం కేటాయించడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 9959226052, 7382926166 నెంబర్లకి ఫోన్ చేయాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ కోరారు.

## మండల పశువైద్యాధికారినికి శుభాకాంక్షలు

ఖానాపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



ఖానాపురం మండల పశువైద్యాధికారిని డా.ఎస్.శ్రీలక్ష్మీ వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.అనిల్ వెటర్నరీ అసిస్టెంట్, ఎండీ.మజీద్, ఓస్.లక్ష్మీనారాయణ, నర్సింహాచారి, గోపాలమిత్ర పాల్గొన్నారు.

## తెలుగు యూనివర్సిటికి పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా కొనసాగించాలి




ఖానాపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

తెలుగు యూనివర్సిటికి పొట్టి శ్రీరాములు పేరును యదావిధిగా కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రినికోరుతూ ఖానాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు బాషా వాళ్ళ, వివిధ ప్రాంతాలలో, వివిధ రాష్ట్రాలలో ఉన్న సందర్భంలో, బాషా, జీవన, సంస్కృతిలో ఇబ్బంది పడుతున్న సమయంలో అది చూసిన, జాతిపిత మహాత్మగాంధీ శిష్యుడైన పొట్టి శ్రీరాములు బాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని, ఆమరణ నిరాహార దీక్షకు పూని 58 రోజులు నిస్వార్థ, నిజాయితీ, నిరాహార దీక్షలో ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అట్టి గొప్ప వ్యక్తి జ్ఞాపకార్థం తెలుగువాని తెలుగు విశ్వ విద్యాలయంనకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టి గత పాలకులు గౌరవించారు. చరిత్ర లేని జీవితం చరిత్ర లేని దేశం వుండదు. అని తెలిసిన మీరు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అదే పేరు కొనసాగించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్యాల పోశెట్టి, కార్యదర్శి గుండా రామకృష్ణ, కోశాధికారి పోషాల వనమాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడపల్లిలో మెగా వైద్యశిబిరం

నల్లబెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

నేడు మండలంలోని మేడపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక వైద్యాధికారి పి.బీ.ఆచార్య పేర్కొన్నారు. సమీప గ్రామాల ప్రజలు, స్థానికులు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ శిబిరానికి ప్రత్యేకంగా జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్ సర్జన్, స్త్రీవైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట వైద్య కళాశాల వైద్యులు సైతం అందుబాటులో ఉంటారని ఈ శిబిరం రాంపూర్ గ్రామంలోని యశోద సేవా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఇంపాక్ట్ మోటివేషనల్ పబ్లిక్ స్పీకర్‌గా సర్టిఫికేట్ అందుకున్న సిరికొండ అనిల్

ఖానాపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ప్రముఖ పబ్లిక్ స్పీకింగ్ కోచ్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన 25 రోజుల ఆన్లైన్, భూపాలపల్లిలో ఆఫ్‌లైన్‌లో జరిగిన ట్రెనింగ్‌కి హాజరై శిక్షణ పూర్తి చేసినందుకు ఇంపాక్ట్ మోటివేషనల్ అండ్ పబ్లిక్ స్పీకర్‌గా సర్టిఫికేట్‌ను గురుకుల ఉపాధ్యాయుడు సిరికొండ అనిల్‌కుమార్ అందుకున్నారు. సమాజంలో ఉన్న అన్ని రుగ్మతలను రూపుమాపటానికి పాఠశాల దశలోనే విద్యార్థులకు కావలసిన అన్ని నైపుణ్యాలను అందించటంతో పాటు పోటీ ప్రపంచంలో ఒత్తిడిని జయించడం కొరకు శిక్షణ, మానసిక ఆరోగ్యం ఉల్లాస తరగతులు నిర్వహించటం అవసరం. దీనికి గాను ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యార్థులు లక్ష్యంగా ఇంపాక్ట్ మోటివేషనల్ ట్రెనర్‌గా పబ్లిక్ స్పీకర్‌గా తనవంతు పాత్రను పోషిస్తానని తెలిపారు.

## పొట్టి శ్రీరాములు పేరును మార్చడం తగదు

నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చి వేరే పేరు పెట్టదాన్ని ప్రభుత్వం వెనకకు తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సింగిరికొండ మాధవశంకర్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవశంకర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు, బాషాప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రయత్నించి తెలుగు రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికి త్యాగం చేసిన గొప్ప మేధావి అని అన్నారు. అలాంటి త్యాగ పురుషుని పేరుతో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్చాలనే ప్రతిపాదన చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని ఇట్టి ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బ రమేష్, కోశాధికారి తోట బాలభాస్కర్‌గుప్తాతో పాటు మరికొంత మంది పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో ఉన్నటువంటి మల్టీ పర్పస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ సమస్యలను వివరిస్తూ పంచాయతీ ఉద్యోగులు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నాయని ఇప్పటి వరకు పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలుగా రావడం లేదన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల మెడకు ఉరితాడులా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు న్యాయం చేయాలని 51వ జీవో సవరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేస్తానని హామి ఇచ్చారని కనీస వేతనాలు అమలు చేయాలని పిఆర్‌సి పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకోవాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పిఎస్ఐ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొక్కల శ్యామ్‌కుమార్, గుండె ఐలయ్య, కన్నం యాకయ్య, జన్ను శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

-258 మందికి వైద్య పరీక్షలు

-విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజి జనరల్ ఆసుపత్రి నర్సంపేట ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా 250మంది విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో డా.అరుందతి, డా.మురళి మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. విద్యార్థులు వ్యక్తిగ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఎత్తు బరువును పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కొని ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, డాక్టర్లు విజయపాల్, మహేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, సిహెచ్ దుర్గా రాణి, సిహెచ్‌వో సలోమి, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, విజయలక్ష్మి, శారదా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో హాస్టల్ విద్యార్థులకు 35మంది పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మన చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నాచినపల్లి గ్రామంలో బొడ్డెమ్మ ఉత్సవాలు

దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం బొడ్డెమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ ముందు తొమ్మిది రోజులు గ్రామీణ ప్రాంత బాలికలు అందరు జట్టుగా కలిసి గ్రామ కూడలి వద్ద బొడ్డెమ్మ కోసం పుట్టమన్ను తెచ్చి గద్దెను నిర్మిస్తారు. గద్దెపై పసుపు కుంకుమను అలంకరించి పూలు పేర్చి రకరకాల పాటలు పాడి వేడుకలను నిర్వహిస్తారు.

## ముగిసిన నాల్గవ జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :




వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో నాల్గవ జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు ఈనెల 17నుంచి సోమవారంతో ముగిసాయని, ఈ వ్యాలడిక్టరీ ఫంక్షన్‌కు ముఖ్య అతిథిగా ఆచార్యగాదె సమ్మయ్య, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ, కేయూ మాట్లాడుతూ ఏడీ ఆర్ రిపోర్టు చేయడం ఎంతో ఆవశ్యకమని, తాలిడోమైడ్ డిజాస్టర్, క్లోరోమైసెటికాల్ ఏడీ ఆర్స్ యొక్కప్రాముఖ్యతను ఫార్మాసిస్టులు ఈఏడీ ఆర్లు రిపోర్టుచేయడం అనే దృడసంకల్పంతోపాటు ప్రజలలో దీనిపై అవగాహన , ఫార్మాసిస్టుల బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తు ప్రజలలో విశ్వాసాన్ని చూరగొంటు విద్యార్థులు ఈ దిశనుంచే తమ విద్యను తమ ఫార్మాసిస్టు సర్టిఫికెట్లను కిరాయికి ఇవ్వద్దని ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు. విశిష్ట అతిథి ఆచార్య వై.నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫార్మా కోవిజిలెన్స్ ముఖ్య ఉద్దేశం రోగుల ఆరోగ్యభద్రత, ఔషధ దుష్ప్రభావాలను నిర్మూలించడం వంటి వాటి గురించి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.వై.శ్రావణ్‌కుమార్, ఫార్మా డీహెచ్ఓడి డా.బిఎస్.శరవణ భవ, ఫార్మాకాలేజీ హెచ్ఓడి డా.ఈ.వెంకటేశ్వర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య, వైద్యం వ్యవసాయరంగాలను పటిష్టం చేయాలి

**- ఆచార్య హరగోపాల్**

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



విద్య, వైద్యం వ్యవసాయరంగాలను పటిష్టం చేయాలని ఆచార్య హరగోపాల్ తెలిపారు. కేయూ అర్థశాస్త్ర విభాగం ఆధ్వరయంలో డికెడెల్ డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఇష్యూస్ అండ్ ఛాలెంజస్ అనే అంశంపై సింపోజియం సెనెట్‌హాల్‌లో అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య హరగోపాల్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్య, వ్యవసాయరంగాలను పట్టించుకోవాలని తెలిపారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో పరిపాలన రెండువిధాలుగా జరిగిందని, అవి మ్యానుపూలేట్ పాలిటిక్స్ డెమోక్రటిక్ పాలిటిక్స గా నిర్వచించారు. తెలంగాణ ప్రజలు ఉద్యమం చేసి ఆశించింది డెమోక్రటిక్ పాలిటిక్స్ అయితే దీనికి విరుద్ధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం మానిపులేట్ పాలిటిక్స్ నిర్వహించిందని తెలిపారు. తెలంగాణ అబివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని అది తెలంగాణ విద్య, వైద్య, వ్యవసాయరంగాల అభివృద్ధికి దోహదపడే రీతిలో ఉండాలని తెలిపారు. యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి కాపాడాలని యుజీసీకి కేంద్ర ప్రభుత్వం నిధులు భారీగా కోతపెట్టిందని అన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 221కేసులు పెట్టారని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్బంధ నిరంకుశత్వంతో రాష్ట్రాన్ని పరిపాలించారని తెలిపారు.

**- మాఫీయా రాష్ట్రంగా రాజ్యాన్ని నడిపించారు..: ప్రొఫెసర్ కోదండరాం**

తెలంగాణ అబివృద్ధి నమూనా ఉద్యమ కాలంలో ప్రారంభమైందని, అది వరంగల్ కేంద్రంగా 1996లో మాస్ మూమెంట్ నిర్వహించారని తెలిపారు. రైతుల ఆత్మహత్యలు అంతర్గత వసల వనరులపై అధికారం కోల్పోయి తెలంగాణ అస్తిత్వం కోసం పోరడిన యువకులను విద్యావేత్తలను మేధావులను ఆలోచన విధానాలను విస్మరించి అధికారంలోకి రాగానే మాది పక్తు రాజకీయ పార్టీ అని కేసీఆర్ అన్న విషయాన్ని గుర్తుచేస్తూ నిరంకుశమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకొని క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహిస్తూ మాఫియా స్టేట్‌గా రాజ్యాన్ని నడిపించారన్నారు. ధరణిలో లోపాలు ఉన్నాయని ఖరీస్ ఖాతా కింద ఉన్న భూమిని వేరేపేరులోకి మార్పు చేయడానికి సాయంత్రం మూడు గంటలకు పని ప్రారంభించి వేరే వారి పేరు మీదికి భూమిని మార్చే వారన్నారు. కాళేశ్వరం, భగీరథ ఇలా అన్నింటిలో అవకతవకలు అవినీతి జరిగిందని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి సాధించాలని సాధించిన వాటాలను అందరికి దక్కాలన్నారు.

**- రాష్ట్రం ఏర్పడ్డాక కనుమరుగైన నీళ్లు, నిధులు, నియామకాలు..: ఆచార్య డి.నరసింహారెడ్డి**

తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం పోరాడితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత అవి కనుమరుగై పోయాయని, ప్రాంతీయ అసమానతలు స్థూల ఆదాయ సమస్యలు వ్యవసాయం, విద్యా, ఆరోగ్య రంగాలు వెనుకబాటుతనంతోపాటు తక్కువ పట్టణీకరణ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని ఆచార్య డి.నరసింహారెడ్డి తెలిపారు. పట్టణాల వర్గీకరణ అనేది మున్సిపాలిటీలు సెన్సెస్ టౌన్‌గా పేరుకు మాత్రమే విభజించారు కానీ పట్టణీకరణలో అవస్థాపన సౌకర్యాలు లేమి జనాభాగా అనుగుంగా మౌళిక సౌకర్యాల కల్పనలో వెనుకబడాటు తనం వంటివి తెలంగాణలో ఉన్నవని తెలిపారు. అర్బన్ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్లాన్ ప్రకారం పట్టణీకరణను సాధించాలని హెల్త్ అర్బనైజేషన్‌గా రూపొందించాలని తెలిపారు. ఇప్పటికీ వ్యవసాయరంగమే అందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్‌ను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని తద్వారా భూమి సారం తగ్గి తీవ్రమైన పరిస్థితులు ఏర్పడి తెలంగాణ రాష్ట్రం పంజాబ్ రాష్ట్రం లాగా మారబోతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో వరి, పత్తిపంటలు మొక్కజొన్న పంటలు మాత్రమే పండిస్తున్నారని వీటికి నీరు అధికం అవుతుంది కాబట్టి భూమిలో నీటి నిల్వలు తగ్గుతాయని తెలిపారు. అలా కాకుండా పంటల మార్పిడి చేసినట్లయితే భూసారం పెరుగుదలతోపాటు నీటిని పొదుపుగా వాడుకొని భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య ఉన్నత పాఠశాల విద్యలో ప్రమాణాలు దేశంతోను తమిళనాడు రాష్ట్రంలో పోలిస్తే తక్కువగా ఉన్నాయని, ఇది ఒక తరాన్ని గాలికి వదిలేసినట్లు అవుతుందన్నారు. కనీసం భ్రాష అర్థమెటిక్ ఇంగ్లీష్ రీడింగ్ ప్రమాణాలు లేని దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో కొనసాగుతుందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి మాట్లాడుతూ అర్థశాస్త్రంలో దత్తాంశం చాలా ముఖ్యమైన అంశమని అది అభివృద్ధికి మంచి రూపాన్ని తీసుకొస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయాలలో నిధుల కొరత ఫ్యాకల్టీ కొరత ఉందని తెలిపారు. పాలకమండలి సభ్యులు పుల్లూరు సుధాకర్ మాట్లాడుతూ పట్టణీకరణ వలన ప్రపంచీకరణ మార్కెటింగ్ ఎకనామీ పెరుగుతుందని వరంగల్ పట్టణంలో పట్టణీకరణ సిస్టమ్‌లో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా లేదని, రాష్ట్ర రాజధానికి ఇతర జిల్లాలకు అసమానతలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆచార్య వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో సంతులిత అభివృద్ధి రాష్ట్రం అంతా జరగాలని, ఒక హైదరాబాద్ మాత్రమే అభివృద్ధి చెందితే వలస పాలకులు హైదరాబాద్‌కు మాత్రమే వస్తారని గత పరిపాలకులకు మేలుచేపదిగా ఉండేదని అలా కాకుండా అభివృద్ధి అనేది తెలంగాణ రాష్ట్ర ం అంతటా విస్తరించాలని పాలసీ తయారుదారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో సభ అధ్యక్షులు సింపోజియం ప్రధానంగా అభివృద్ధి స్థాయిల మీద రాష్ట్రంలో సమస్యలు సవాళ్లను వివరిస్తూ అసమానతలు లేని సమాజం నిర్మించబడాలని తెలిపారు. కార్యక్రమంలోమాజీ ఉపకులపతి ఆచార్య ఇక్బాల్ అలీ, పాలకమండలి సభ్యులు డా.చిర్ర రాజు, కేయూ రిటైర్డ్ ప్రో.అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అకుట్‌సంఘం బాధ్యులు రిటైర్డ్ ప్రో.కాంట్రాక్టు పార్ట్‌టైం సంఘాల బాధ్యులు అర్థశాస్త్ర విభాగపు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

---

## పర్వతగిరిలో మదర్ తెరిస్సా మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభ

*పర్వతగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వతగిరి ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్లో సోమవారం జరిగిన మదర్ తెరిస్సా మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభ(సర్వసభ్య సమావేశం)కు హారవైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, తహాసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ శ్రీనివాస్, సిఐ రాజగోపాల్, ఏపీఎం కృష్ణమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై కేసు కొట్టివేత

*ప్రభాతవార్త- సుబేదారి:*

ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యలో బిఆర్ఎస్ నాయకులపై నమోదైన కోడ్ ఉల్లంఘన కేసును హనుమకొండ పిసిఆర్ కోర్టు సోమవారం కొట్టేసింది. ఈ కేసులో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రహీం, శ్రీను, రంజిత్, స్వామి, సుధాకర్‌లపై ఎన్నికల ప్రవర్తన, నియమావళిని ఉల్లంఘిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఏప్రిల్ నెలలో ప్రచారం చేశారనే ఆరోపణలపై హనుమకొండ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణకు రాగా ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు గుర్రాల వినోద్‌కుమార్, వేణుపటేల్, లీగల్ సెల్ సభ్యుల వాదనల అనంతరం కేసును కొట్టి వేశారు. ఈ పార్టీ కార్యకర్తలు వారికి న్యాయ సహాయం అందింపలా కృషి చేసిన మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్‌కి న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**-నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఆర్టీసి కార్మికులు**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో టిజిఎస్ఆర్టిసి హనుమకొండ వరంగల్-1, వరంగల్-2 డిపోలలో నల్ల బ్యాడ్జీల తో ఎస్‌డబ్ల్యూఎఫ్(సీఐటియు), ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టియుసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసి కార్మికులు డిపోల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన 44 లేబర్ చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టినందుకు కార్మికులకు, కార్మిక హక్కులను ఉరితాడుగా మారిన ఈ నాలుగు లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలని నిరసన తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిపో నుండి టి.ఎల్లయ్య, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజినల్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, డిఆర్ రెడ్డి, రామచందర్, రాజేష్, శ్రీశైలం, రమేష్, శ్రీనివాస్, మహేందర్, వరంగల్ వన్ డిపో నుండి ఎస్‌డబ్ల్యూఎఫన డిపో కార్యదర్శి బి.యుచారి, నారగోని శ్రీనివాస్, డి.సంపత్, బి.స్వామి, ఎన్ఆర్ కుమార్, రత్న, సరళ, వరంగల్2 డిపో నుండి ప్రభాకర్, శ్రీనివాస్‌లు పాల్గొనగా ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు తెలిపారు.

## ఇసుక తరళిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

*పర్వతగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుక తరళిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పర్వతగిరి ఎస్ఐ తెలిపారు. ట్రాక్టర్స్ ఓనర్స్ రాయపురం ప్రశాంత్, రాయపురం రమేష్, మాడుగుల రాజు, డ్రైవర్ అరుణ్‌రాజ్‌లపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మట్టి, ఇసుక మైనింగ్‌కు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

*పర్వతగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తు వారి ఆర్థిక ప్రగతిని పెంపొందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు అన్నారు. సోమవారం మదర్ థెరిస్సా మండల సమైఖ్య 18వ వార్షిక మహాసభ సమావేశాన్ని ఎంపిడివో సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలను కోటేశ్వరులను చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారు. ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలను కోటీశ్వరులను చేయాలని మండలానికి ఇచ్చిన టార్గెట్స్‌ను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో ఉన్న అన్ని గ్రామ సంఘాలకు ఆఫీసులకు ముఖ్యమంత్రి అనుమతితో మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజైరైన పౌల్ట్రీ మదర్ యూనియన్(రూ.295000), మెడికల్ షాప్(రూ.250000), ఐస్‌క్రీం కంపెనీ (రూ.300000) ప్రారంబచారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో రేణుకదేవి, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిడివో శంకర్‌నాయక్, డీపీఎంలు దయాకర్, సరిత, భవాని, ఎంపివో పాక శ్రీనివాస్, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, లత, సంధ్య, భాగ్యలక్ష్మి, కరుణ, సీసీలు, కాంతయ్య, రమాదేవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మంచినీటి చెరువును పట్టించుకునే వారే లేరా..!

**- గ్రామ సస్యశ్యామలంకు ముందుకువచ్చిన యువకులు**

**- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేడుకోలు**

*రాయపర్తి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



రాయపర్తి మండలకేంద్రంలో గత ఐదేళ్ల క్రితం సత్యనారాయణ పౌల్ట్రీ హెచరీస్ అనే ఒక బాయిలర్ పార్మ్ఏర్పాటు చేశారని, ఇది ఓ రాజకీయ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి ముఉగులో రాయపర్తి మండలకేంద్రంలో భూమి కొనుగోలు చేసి హానికరమైన పౌల్ట్రీ ఫామ్ నిర్మించినట్లు గ్రామస్తులు తెలిపారు. దీనికింది భాగంలో మంచినీళ్ల చెరువుఉందని ఇందులో నీరు రాయపర్తి పట్టణకేంద్రానికి డెబ్బైశాతం తాగునీరుగా వాడుతున్నారని తెలిపారు. కానీ హెచరీస్‌లో వచ్చే విషపదార్థాలు వాల్లు వేసే కెమికల్స్‌తో అన్ని శుద్ధమైన మంచినీటి చెరువులో కలుషితమై చేపలు చనిపోవడంతోపాటు బర్రెలు, గొర్రెలు లాంటి పశువులకు తాగునీరు కూడా కరువైందని, కనీసం అందులో కాళ్లు చేతులు పెట్టినా దురద వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. ఈవిషయమై గత ప్రభుత్వంతో ఎంత మొత్తుకున్నా స్థానిక మంత్రి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ప్రజలు రోగాలతో ఎలర్జీలతో బాధపడుతున్నా కూడా సదరు మంత్రి పెడచెవిన పెట్టారని, ఈవిషయం ఎమ్మార్వో దృష్టికితీసుకెళ్లినా అప్పటి ప్రభుత్వానికి బయపడి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు స్పందించి రాయపర్తి మంచినీటి చెరువు గాధను పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కాగా, దీనివల్ల వచ్చే గాలికూడా కాలుష్యం ఏర్పడి దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. కాగా, పట్టణాకేంద్రంలో పర్యావరణ హితం కోరే విజ్ఞులు, పెద్దలు, విద్యావంతులు యువకులు, ముందుకు వచ్చి రాయపర్తి పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాయపర్తి అంగడి ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి రాయపర్తి గ్రామాన్ని సస్యశ్యామలంగా ఉంచడానికి యువకులు ముందుకు కదులుతున్నారు.

# బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛతాహి కార్యక్రమం

*రాయపర్తి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



రాయపర్తి మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛతాహి స్వచ్ఛత కార్యక్రమాన్నిపురస్కరించి సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయించి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడీవో కిషన్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్, ఇతర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్సస్ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలన విభాగంలో పచ్చదనం పరిశుభ్రత

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*

కేయూలోని ప్రభుత్వ పాలన మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం విద్యార్తులు, పరిశోధకులు విభాగాధిపపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాలన విభాగాధిపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అంతా తమ విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ సమాజ వికాసానికి పాటుపడాలని విద్యార్థులకు తెలియచేశారు. కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు, డా.ఆకుతోట శ్రీనివాసులు, డా.చీకటి ఎను, డా.ఉమాశంకర్, డా.మోహన్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు ఆచార్య రాజ్‌కుమార్

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో జరిగే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కి ఆహ్వానం అందుకున్న కేయూ ప్రొ.ఎల్‌పీ.రాజ్‌కుమార్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మ్యాథమెటికల్ టెక్నిక్ ఇన్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్‌లో ఏ సొల్యూషన్ టు పజి స్టోకాస్టిక్ లీనియర్ సిస్టమ్స్ యూజింగ్ ట్రయాంగులర్ అండ్ స్క్యూ సిమెట్రిక్ స్లిటింగ్ ఇంటరేటివ్ మెథడ్ అనే అంశంపై ప్రసంగించనున్నారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మ్యాథమెటికల్ టెక్నిక్స్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్ 3, 4అక్టోబర్‌లో పెర్త్ ఆస్ట్రేలియాలో నిర్వహించడం జరుగుతుందని ఈ అంశం మీద పరిశోధన పత్రం సమర్పించడం జరుగుతుంది. ఎల్‌పీ రాజ్‌కుమార్‌ను కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, మ్యాథమెటిక్స్ విభాగం ప్రొ.భారవి శర్మ, ప్రొ.సోమయ్య, ప్రొ.తిరుమలాదేవి, ప్రొ.సౌజన్యతోపాటు విద్యార్థులు అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు మాయం

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-కాటారంలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన**

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు మాయమవుతాయని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. సోమవారం డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో కాటారం, గంటగూడెం, మద్దులపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాలు, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై కార్యక్రమాలను నిర్వహించారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాలలో డాక్టర్ మౌనిక ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాంటప్పుడే వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే నిర్వహించాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్, కలరా లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంట్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ప్లాస్టిక్ కవర్లు, చెత్త నిల్వ ఉండరాదని అన్నారు. ఇంటి చుట్టూ ఉన్న నీటి గుంటలను పూడ్చి వేసుకోవాలన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్న వ్యక్తి పాజిటివ్ అని తెలియగానే తన భాగస్వామి కూడా ఎయిడ్స్ వ్యాధి పరీక్ష చేయించాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాల గురించి తెలియజేశారు. అధికంగా జ్వరం రావడం, దగ్గు రావడం, ఆకలి కాకపోవడం, అధిక విరోచనాలు కావడం, మనిషి బరువు తగ్గడం జరుగుతాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్ష ఉచితంగానే చేస్తారన్నారు. పాజిటివ్ ఉన్న వ్యక్తి యొక్క సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారని తెలిపారు. 1097సేవలను కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి సంబంధించిన సమాచారాలు వాట్సప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ సాంఘీక మాధ్యమాల ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. కాటారం, మద్దులపల్లి రెండు గ్రామాల్లో ఎయిడ్స్ వ్యాధి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ డాక్టర్ మౌనిక ఎయిడ్స్ వ్యాధి పట్ల మహిళలకు తీసుకోవలసిన జాగ్రత్తలను విపులంగా తెలియజేశారు. దాని గురించి వారికి పాంప్లెట్స్ పత్రాలు అందజేశారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాలలో డాక్టర్ మంతెన మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంక, డాక్టర్ గీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, పిహెచ్ఎన్ శారధ, ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, ఏఎన్ఎంలు నాగరాణి, సునీత, శ్యామల, ఆశాలు సుజాత, అరుణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మన్నకుంటను మినీ స్టేడియంగా ఏర్పాటు చేయాలి

**-కలెక్టర్‌కు వినతినందించిన జక్కు శ్రావణ్**

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని చెరువులన్నింటికి హద్దులు నిర్ణయించి పరిరక్షిస్తూ తిమ్మన్నకుంటను మినీ స్టేడియంగా ఏర్పాటు చేయాలని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిని అందించినట్లు జక్కు శ్రావణ్ ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువుల పూర్తిస్థాయి విస్తీర్ణంను, హద్దులను నిర్ణయించి, ఆక్రమణలను తొలగించి పరిరక్షించాలని వినతిఓ కోరినట్లు తెలిపారు. తిమ్మనకుంట చెరువు శిఖం 5.26ఎకరాల విస్తీర్ణంను జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారులకు మిని స్టేడియం ఏర్పాటుకు గతంలో ఉన్న కలెక్టర్ భవేష్ మిశ్రా రూ,30లక్షల గ్రాంటును మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మనకుంట చుట్టూరా అక్రమ నిర్మాణాలు వెలసి కబ్జాకు గురౌతుందని తెలిపారు. హైదరాబాద్‌లో హైడ్రా ఎలాగో కాటారం గ్రామ పంచాయతీ చెరువు శిఖాల పరిరక్షణకు, ఆక్రమణలను తొలగించుటకు కాటారం డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటక్షన్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే మంజూరైన గ్రాంటును ఉపయోగించి మిని స్టేడియం ఏర్పాటు చేయుటకు పనులు ప్రారంభించాలని వినతి ద్వారా జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు జక్కు శ్రావణ్ తెలిపారు.

# మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

*కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాలైన కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్‌రావు, పలిమెల మండలాల్లో కేఫ్ బీర్లు, తక్కువ ధర అయిన క్వార్టర్లు అమ్మడం లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు సోమవారం ప్రజావాణిలో రామిళ్ల రాజబాపు ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిల మద్యం దుకాణాల యజమానులు అందరూ సిండికేట్‌గా మారి సామాన్యుల మీద వారి ప్రతాపాన్ని చూపిస్తున్నారని పేర్కొన్నారు. కేఫ్ బీర్లను కౌంటర్‌ల మీద అమ్మడం లేదని బెల్ట్ దుకాణాలకు ఎక్కువ ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. రోజు వారి కూలీకి అందుబాటులో ఉండే ఓసీ, ఐబి క్వార్టర్లు వైన్ షాపులలో అమ్మడం లేదని, బెల్టు షాపులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. కావున కాటారం సబ్ డివిజన్ పరిధిలోని వైన్స్ షాపులపై శాఖపరమైన చర్యలు తీసుకొని అన్ని రకాల మద్యంను మద్యం ప్రియులకు అందుబాటులో ఉంచాలని వినతిలో తెలిపినట్లు రాజబాపు తెలిపారు.

# వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ

*కేసముద్రం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

త్రిదండి చిన్న జీయర్‌స్వామి ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న మండలంలోని వివేకవర్థిని పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు పొందినట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. వ్యాసరచనలో లాసశ్రీ, సాక్షర, ఓంసాయి, శ్రీవిద్య, చిత్రలేఖనంలో ఆనంద్, నిహారికలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఇందుకు వీరికి ప్రశంసాపత్రాలతో పాటు నగదు పారితోషికాలను నిర్వాహకులు అందజేసినట్లు తెలిపారు. ఈమేరకు సోమవారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులను ఆయన అభినందించి సన్మానించారు. ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్‌కుమార్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.